నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
గురువారం | మార్చి 06, 2025 | www.navatelangana.com

విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత

- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- కనగల్ మండల కేంద్రంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రప్రభుత్వం విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, అందులో భాగంగానే నల్గొండ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలోనూ అన్ని సౌకర్యాలతో ఒక మోడల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంగా ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలో రూ. కోటీ 56 లక్షలతో నిర్మించిన ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోనే ప్రభుత్వ వైద్యశాలలో మొదటిసారిగా ఏర్పాటుచేసిన గ్లూకోమా కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ.జాగ్రత్తలు తీసుకోవాలని, నిర్లక్ష్యం చేస్తే ఇబ్బందులు ఏర్పడతాయని అన్నారు. రాబోయే రెండు మాసాలలో నల్గొండ జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మోడల్ పీహెచ్‌సీలుగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. జిల్లాలో వేసవిలో మెగా మెడికల్ క్యాంపులు నిర్వహించే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత అన్ని పాఠశాలు, హాస్టళ్లలో మరమ్మతులు చేపడతామని తెలిపారు. కనగల్ నుండి నాగార్జునసాగర్ సాగర్ హైవే కలిపే విధంగా 15 కోట్లతో రోడ్డుకు టెండర్లు పిలిచామన్నారు. కనగల్ , తిప్పర్తి మండలాలకు జూనియర్ కళాశాలలు మంజూరయ్యాయని, వచ్చే విద్యా సంవత్సరం నుండి అద్దె భవనాలలోనైనా వీటిని నిర్వహించదానికి చర్యలు తీసుకోవాలని, వీటికి పక్క భవనాలు సైతం నిర్మిస్తామని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ సంఘటన దురదృష్టకరమనన్నారు. త్వరలోనే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు చేపట్టి పూర్తి చేస్తామన్నారు. కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కనగల్ పీహెచ్‌సీలో గ్లూకోమా కేంద్రంతోపాటు, అధునాతనఆటో క్లేవ్స్, డిజిటల్ వేవ్ మిషన్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డాక్టర్ సుపర్ణ మహేంద్ర తదితరులు మాట్లాడారు.

పదో తరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధించే విధంగా కృషి చేయాలి

పదో తరగతి విద్యార్థులు 10 జీపీఏ సాధించే విధంగా ప్రిన్సిపాల్ తో పాటు, ఉపాధ్యాయులు కృషి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కనగల్ ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ప్రారంభం అనంతరం కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. ేఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు.వచ్చే విద్యా సంవత్సరం నాటికి కనగల్ కేజీబీవీ పాఠశాలలో అన్ని సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు.

మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

కనగల్ జెడ్పిహెచ్ఎస్ లో ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి మినరల్ వాటర్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు. తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వోలు వేణుగోపాల్ రెడ్డి ,డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, టి జి ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జైపాల్ రెడ్డి, డీఈఓ భిక్షపతి, ఆర్డీఓ అశోక్ రెడ్డి ,డీఎస్పి శివశంకర్ రెడ్డి, కనగల్ పి హెచ్ సి వైద్య అధికారి రామకృష్ణ, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ,మున్సిపల్ మాజీ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై...
నిపుణులతో సమగ్ర విచారణ జరపాలి

- మరణించిన కార్మికులకు రూ.కోటి చొప్పన నష్టపరిహారమివ్వాలి
- బీసీ డబ్ల్యూ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.లక్ష్మీనారాయణ



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ఎస్ఎల్‌బీసీ టెన్నెల్ ప్రమాదంపై నిపుణులతో సమగ్ర విచారణ జరిపి ,అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని, మరణించిన కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎల్‌బీసీ ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 22న ఉదయం ప్రమాదం జరిగితే 11 రోజులు గడిచినా గల్లంతైన కార్మికుల ఆచూకీ తెలవకపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడం ముందుచూపు లేకపోవడం జియాలజికల్ అధికారుల వైఫల్యం వల్లనే ఈ ప్రమాదం జరిగి ఇద్దరు ఇంజనీర్లు 6 మంది కార్మికులు గల్లంతయ్యారని అన్నారు. మరణించిన కార్మికుల కుటుంబాల ఆక్రందన హృదయ విదారకంగా ఉందని ఆ కార్మికుల కుటుంబాలను అన్ని విధాల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. మరణించిన కార్మికుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్‌ను బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు. 1979 వలస కార్మిక చట్టాన్ని అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈ చట్టాలను పకడిబందీగా అమలు చేయకపోవడం కనీస భద్రత ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే ఇలాంటి సంఘటనలు జరిగి కార్మికుల ప్రాణాలు గాలిలో దీపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు పునరావడం కాకుండా ఉండాలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సమస్యల పట్ల శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచి కేశవులు, జిల్లా ఉపాధ్యక్షులు అద్దంకి నరసింహా, పోలే సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ సైదాచారి, నాయకులు అవుట రవీందర్, కత్తుల శంకర్, బి వెంకన్న, వెంకట్రావు కాశమ్మ, ఎస్ వెంకటయ్య లింగస్వామి, ఏ నరసింహ చారి, గిరి తదితరులు పాల్గొన్నారు.



సైబర్ నేరగాలపై అప్రమత్తంగా ఉండాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ- నకిరేకల్

సైబర్ నేరగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం నకిరేకల్ లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల నుండి తనకు వచ్చిన ఫోన్ కాల్ పట్ల పట్టణ సీఐ రాజశేఖర్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సైబర్ నేరగాలు విసిరిన వలలో పడి ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశంతోనే తాను సీఐకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సైబర్ నేరగాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రభుత్వం సెల్ ఫోన్ రింగ్ టోన్ ని సైబర్ నేరాలపై అవగాహన కోసం పెట్టారని వివరించారు ప్రజలు సైబర్ నేరగాల త్వరలో పడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. విఐపి లను సైబర్ నేరగాలు టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. సెల్ ఫోన్ విషయంలో ప్రజలంతా జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలపై ప్రభుత్వం ఉక్కు పాదం మోపిందని తెలిపారు. సైబర్ నేరగాల విషయంలో, ఆన్ లైన్ గేమ్స్ విషయంలో ప్రజలు అప్రమత్తతో ఉండాలన్నారు. ఈ సమావేశంలో మునిసిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, నాయకులు యాసారపు వెంకన్న లింగాల వెంకన్న తదితరులు ఉన్నారు.

ప్రజా సమస్యలపై పోరుబాట

- అధ్యయనం, పోరాటం
- 24 నుంచి 26 వరకు రిలే నిరాహారదీక్షలు, 27 న జిల్లా కేంద్రంలో మహా ధర్నా
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వీరారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల మొత్తం పోరుబాట నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో పట్టణ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజల కోసం పనిచేసే సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై పోరుబాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 10వరకు అన్ని గ్రామాల్లోనూ, పట్టణంలోని వార్డుల్లోనూ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు అధ్యయనం చేపట్టాలని కోరారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందే విధంగా సంతకాల సేకరణ చేపట్టాలని, ప్రజా సమస్యలను గుర్తించి వాటిని రాసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజా సమస్యలను గుర్తించేందుకు ర్యాలీలు, సభలు నిర్వహించాలని కోరారు. ఈ నెల 10 నుంచి 15 తేదీలలో అన్ని గ్రామాల్లోనూ పట్టణంలోని వార్డులలో బస్తీ ఆందోళన చేపట్టాలని కోరారు. నియోజవర్గ కేంద్రాలలో ఈనెల 24, 25,26 తేదీలలో రిలే నిరాహార దీక్షలు చేయాలన్నారు. మార్చి 27న జిల్లా కేంద్రంలో మహా ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలను సమీకరించి ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు అదేవిధంగా కమ్యూనిస్టుగా ఉన్న భగత్‌సింగ్‌ను మతోన్మాద పార్టీలు తమ నాయకుడిగా చెప్పుకొని చరిత్రను వక్రీకరిస్తున్నారని విమర్శించారు. ఈ నెల 23న వాడవాడనా గ్రామ గ్రామాన భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించాలని పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ చరిత్రలో యువకులకు వివరించి చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, వన్ టౌన్ టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి,భవాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఆయూబ్, నాయకులు అరుణ, కోడి రెక్క మల్లయ్య, పల్లా బిక్షం, కరిమున్నిసా బేగం, చుండూరు శ్రీను, వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు.

10న ప్రణయ్ హత్య కేసు తీర్పు

- ముగిసిన వాదనలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మిర్యాలగూడకు చెందిన ప్రణయ్ కుల దురంహార హత్యకేసు ఈ నెల 10 న తీర్పు వెలువడనుంది. సుమారు నాలుగున్నరేండ్ల కాలం తర్వాత విచారణ పూర్తి చేసుకుంది. బుధవారం వాదనలు పూర్తి చేసుకోగా ఈనెల 10 న రెండవ అదనపు సెషన్స్ కోర్టు అండ్ ఎస్సీ ,ఎస్టీ కోర్టు తీర్పు వెల్లడించనుంది. తన కూతురిని కులాంతర వివాహం చేసుకున్నాడనే కక్షతో సుఫారీ గ్యాంగ్‌తో ప్రణయ్‌ను వ్యాపారవేత్త మారుతి రావు 2018 సెప్టెంబర్ 14న హత్య చేయించారు. ప్రణయ్ తండ్రి పెరుమాళ్ల బాలస్వామి ఫిర్యాదు మేరకు మారుతిరావుతో సహా మొత్తం ఎనిమిది నిందితులపై మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. వారిని అరెస్ట్ చేసి వరంగల్ సెంట్రల్ జైలుకు పంపారు. కేసు విచారణ నడుస్తుండగానే ఏ1 నిందితుడు మారుతీరావు హైదరాబాదులో లాడ్జిలో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కోర్టులో సుదీర్ఘకాలంగా వాదనలు వినిపించగా చాలామంది నుండి సాక్ష్యాలను సేకరించారు. హత్య చేసిన సంఘటనపై సీసీ పుటేజీలో నమోదు కాగా అప్పట్లో ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనమైంది. ఇప్పుడు ఈ కేసు తీర్పు 10న రానున్నడంతో తీర్పుపై ప్రణయ్ కుటుంబ సభ్యులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



పంటలు ఎండిపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-చిట్యాల

భూగర్భ జలాలు అడుగంటి వరి పంటలు ఎండిపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఐతరాజు నర్సింహా డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలో ఎండిపోయిన వరి పొలాలను బుధవారం సీపీఐ(ఎం), రైతు సంఘాల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా చిట్యాల, శివనేనిగూడెం గ్రామాలలో వరిపంటలతో పాటు పలువురు రైతులను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి పొలాలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల చొప్పున నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ అధికారులు పంటలు నమోదు చేసుకున్న విధంగా క్షేత్ర స్థాయిలో సర్వే చేసి, పంట నష్టం అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, రైతు సంఘం మండల అధ్యక్షులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి,లడే రాములు, వివిధ ప్రజా సంఘాల నాయకులు ఐతరాజు యాదయ్య, పాలమాకుల అర్జున్, బొడ్డు బాబురావు,ఎల్లేష్,బద్దుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



బుద్ధవనం సందర్శించిన డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ కార్యదర్శి

నవతెలంగాణ -నాగార్జునసాగర్

నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ అండర్ సెక్రటరీ ఆర్కే మిశ్రా సందర్శించారు. గత కొన్ని రోజులుగా నల్గొండ జిల్లాలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఆపదమిత్ర శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.. ఈ శిక్షణ కార్యక్రమాలను పర్యవేక్షించడానికి ఆర్కే మిశ్రా నల్గొండ జిల్లాకు వచ్చారు. నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని సందర్శించిన ఆయన ముందుగా బుద్ధ చరిత వనంలోని బుద్ధుని పాదాలకు వందనం సమర్పించారు. బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం ,ధ్యానవనం ,స్థూపం వనాలను సందర్శించి మహాస్తుపంలోని ధ్యాన మందిరాన్ని వీక్షించారు. అనంతరం వీరు నాగార్జునసాగర్ డ్యాం నీ సందర్శించారు వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ బుద్ధ వనం విశేషాలను , నాగార్జునసాగర్ డ్యాం వివరాలను .వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుద్ధుని జీవిత ఘట్టాలను తెలియజేసే బుధవనాన్ని ప్రతి ఒక్కరూ జీవితములో ఒక్కసారైనా సందర్శించాల్సిన ప్రదేశం అని కొనియాడారు .వీరితోపాటు డి ఆర్ డి ఏ పిడి శేఖర్ రెడ్డి, ప్రోటోకాల్ ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి , ఆపద మిత్ర ప్రోగ్రాం శిక్షకులు తదితరులు ఉన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-మిర్యాలగూడ టౌన్

బుధవారం నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 469 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొదటి రోజు జరిగిన తెలుగు హిందీ అరబిక్ సంస్కృత పరీక్షలను జిల్లాలోని ఆయా పరీక్ష కేంద్రాల్లో జనరల్ ఒకేషనల్ 12వేల 675 జనరల్ విద్యార్థులు 2010 ఒకేషనల్ విద్యార్థులు పరీక్షలు హాజరయ్యారు. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు మాల్ ప్రాక్టీస్కు పాల్పడినట్టు లేదు. విద్యార్థులకు పరీక్ష కేంద్రాలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా కూడా అనుమతించడంతో జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క విద్యార్థి కూడా ఏ విధమైన ఇబ్బందులు ఎదుర్కోవట్లేదని తెలిసింది.

నార్కట్ పల్లి: పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చిన్న నారాయణపురం బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో బుధవారం ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరిగాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 240 విద్యార్థులకు గాను 234 మంది విద్యార్థులు హాజరుకాగా తెలుగు పరీక్ష ఒకరు, సంస్కృతం 5గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఎండి ఇస్మాయిల్ తెలిపారు .అదేవిధంగా గురుకుల కళాశాలలో 194 మంది జనరల్ విద్యార్థులకు గాను 11 మంది గైర్హాజరవగా 183 మంది విద్యార్థులు హాజరు కాగా ఒకేషనల్ విభాగంలో 38మంది విద్యార్థులకు గాను 34 హాజరు కాగా నలుగురు గైర్హాజరు కావడంతో మొత్తం 232 విద్యార్థులకు 15 మంది గైర్హాజరు కాగా మొత్తం 217 మంది పరీక్షలకు హాజరయ్యా రని ప్రిన్సిపాల్ శమంతకమని తెలిపారు

చండూరు : మొదటి రోజు ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష. బుధవారం చండూరు మండల కేంద్రంలో డాన్ బోస్కో కళాశాలలో ఇంటర్ వార్షిక మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ భాష పేపర్-1 పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని చీఫ్ సూపరిండెంట్ పద్మాకర్ తెలిపారు. విద్యార్థులను ఉదయం 8:45



గంటల లోపు సెంటర్లోకి అనుమతించామన్నారు. ఉదయం 9గంటల నుండమధ్యాహ్నం 12గంటల వరకు మొత్తం మూడు గంటలు పరీక్ష నిర్వహించామని తెలిపారు. ఈ పరీక్ష కేంద్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు 250 మంది విద్యార్థులకు గాను 247 మంది విద్యార్థులు హాజరైనట్టు పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రం వద్ద పోలీసుల పర్యవేక్షణలో 144 సెక్షన్ అమలు చేశారు. ఈ కార్యక్రమంలో డెవలప్మెంట్ ఆఫీసర్ విజయ, ఎసిఎస్ వినోద్ కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం పట్ల అలసత్వం వహిస్తే ...
కఠిన చర్యలు తీసుకుంటాం

- గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ కుమార్



నవతెలంగాణ -పెద్దవూర

విద్యార్థుల ఆరోగ్యంపట్ల అలసత్వం వహిస్తే సాహించేది లేదని కఠిన చర్యలు తీసుంటామని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా వసతి గృహం లోని గదులు, వంట గది, తరగతిగదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి, భోజనం నాణ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు. వంటగది ఏళ్లపుడు పరిశుభ్రతగా ఉంచుకోవాలని తెలిపారు. వేసవిలో విద్యార్థులు ఎలాంటి చిన్న అస్వస్థతకు తావు ఇవ్వకుండా చూడాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 32 గిరిజన విద్యాలయాలు 163 గురుకుల పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతన మెనూ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. నూతన నేను విధానం ద్వారా పిల్లలకు చక్కటి పోషక పదార్థాలు అందుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం 50శాతం డైట్ చార్జీలు 200 శాతం కాస్మోటిక్ పెంచడం ద్వారా విద్యార్థులకు పాలు రాగి బూస్ట్ ఫ్రూట్స్ అందిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన సమయంలో భోజనంతోపాటు రెండు రకాల కూరలు,స్నాక్స్ రాత్రి డిన్నర్ లో రెండు కూరలు,ప్రతి బుధవారం,ఆదివారం మటన్ లేదా చికెన్ విద్యార్థులకు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా వంట చేసే సిబ్బంది మనస్తత్వం సరిగా ఉండి వంట చేయాలన్నారు.ఒకవేళ అన్ని సరుకులు అందించిన కొంత సరిగా లేకపోతే విద్యార్థుల అందాల్సిన పోషకాలు కోల్పోతారన్నారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడాలని ప్రతి సంక్షేమ వసతి గృహానికి ఒక ఏఎన్ఎం ను నియమాకం చేసినట్లు తెలిపారు. వీరు విద్యార్థి ఎలాంటి అనారోగ్యానికి గురి అయిన ఫస్ట్ ఎయిడ్ అందించే వార్ గా ఉంటారన్నారు. అధికారులు గానీ సిబ్బంది గాని ఏమాత్రం నిర్లక్ష్యం వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అంతకంటే ముందుగా బాలికల సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థుల బెడ్స్ ను, వంట గదులను , స్టాక్ రూములను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా గిరిజన సంక్షేమ ప్రాంతీయ కోఆర్డినేటర్ బలరాం నాయక్, ఏటీడీఓ శ్రీనివాస్, ఇంటిగ్రేటెడ్ బాలికలవార్డెన్ అహల్య , ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాలకృష్ణ వంట సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన సీఐ

నవతెలంగాణ-చిట్యాల

మున్సిపాలిటీ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో బుధవారం స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని నార్కట్ పల్లి సీఐ నాగరాజు, మండల విద్యాధికారి సైదా నాయక్, ఎస్సై ధర్మా కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నేషనల్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైన్ విద్యార్థులు వచ్చిన ముఖ్య అతిథులకు గౌరవ వందనం చేసి స్వాగతం పలికారు. అనంతరం సీఐ నాగరాజు జ్యోతిప్రజ్వలన చేసి క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల వల్ల శారీరక మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, కష్టపడి చదివితే అందరు మంచి ర్యాంకు సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల ఎస్ఐ ధర్మ, పాఠశాల చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్, జూలకంటి వేణుగోపాల్ రెడ్డి, పాఠశాల ఏఓ పోల గోవర్ధన్, వ్యాయామ ఉపాధ్యాయుడు గంగాపురం రాము , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



ఫీజులను పెంచకుండా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజులను పెంచకుండా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ టెక్నికల్ రాష్ట్ర కో కన్వీనర్ రామాత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. బుధవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో వారు పాల్గొన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంవత్సరం నుండి అక్రమంగా బి కేటగిరి సీట్లను 15 లక్షల నుండి 25 లక్షల రూపాయలకు అమ్ముకుంటున్న ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల మరో కొత్త ఎత్తుతో మరింత దోపిడీ చేయాలని కుట్రలు పండిందనన్నారు. సుమారు 2000 కోట్ల ఫీజులు వసూళ్ల కోసం ప్రణాళికలు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ నిర్ణయ కమిటీ వసూళ్లు లెక్చరర్స్ ఫీజులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ నాయకులు ఏ సైదులు, సతీష్ రెడ్డి, చరణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పై సమీక్ష సమావేశం



నవతెలంగాణ-మర్రిగూడ

ండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం వేసవిలో తాగునీటి సమస్యలు వాటిల్లకుండా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జరిగింది.నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన తగు చర్యలపై తహసీల్దార్ బక్క శ్రీనివాసులు,ఎంపీడీవో మున్నయ్య అధికారులకు,సిబ్బందికి పలు సలహాలు,సూచనలు ఇచ్చారు. అధికారులు గ్రామాలలో అందుబాటులో ఉండాలని, ఉపాధి హామీ పనుల వద్ద కూడా వేసవి తాపానికి తాగునీటి సౌకర్యం కల్పిస్తూ,సమస్యలు రాకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు,ఇంచార్జ్ ఏపీవో వివేక్,పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

రవన్న వర్థంతి సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ -నకిరేకల్

ఈ నెల 11న ఖమ్మంలోజరిగే అజ్ఞాత వీరుడు రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) 9 వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, నాయకులు అంబటి చిరంజీవి కోరారు. బుధవారం స్థానిక యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో వర్ధంతి సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 47 సంవత్సరాలకు పైగా ఆదర్శవంతమైన అజ్ఞాన అజ్ఞాత జీవితాన్ని గడిపి విప్లవోద్యమ విస్తరణకు త్యాగాలు చేసిన రవన్న అమరత్వం మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు బీరెడ్డి సత్తిరెడ్డి, పజ్జూరు ఉపేంద్ర, గజ్జి రవి, పుట్ట సత్తయ్య మామిడోజు వెంకటేశ్వర్లు, బండారు వెంకన్న, అంబటి నర్సయ్య పాల్గొన్నారు.

నవతెలంగాణ

సూర్యాపేట

గురువారం | మార్చి 06, 2025 | www.navatelangana.com

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్

మండల పరిధిలోని నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ప్రారంభమైన ఇంటర్ పరీక్షలను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి పరీక్ష విధానాన్ని తనిఖీ చేశారు. కళాశాల ఆవరణలో వృధాగా పడి ఉన్న బెంచీలను స్టోర్ రూములో భద్రపరచమని కళాశాల యాజమాన్యానికి ఆదేశించారు. మండల వైద్యశాఖ వారు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ కేంద్రంను పరిశీలించారు. అనంతరం పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో విద్యార్థులు పరీక్షలు రాసే విధానాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట ఫ్లయింగ్ స్క్వాడ్. విడిఎస్ ప్రసాద్, తహసిల్దార్ హరిచంద్ర ప్రసాద్, డీఈసీ అధికారులు జె. కృష్ణయ్య, జి.లక్ష్మయ్య, అర్ఐ ప్రదీప్ రెడ్డిలు ఉన్నారు. మొత్తం 263 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటి రోజు 17 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని పరీక్ష కేంద్రం ప్రధానాధికారి గుణగంటి వెంకటేశ్వర్లు తెలిపారు.

ఇద్దరు ఆర్ఐలపై కలెక్టర్ సస్పెన్షన్ వేటు



నవతెలంగాణ-మోతె

రికార్డులు ట్యాంపరింగ్ చేసినందుకు మోతెలో ఇద్దరు ఆర్ఐలను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్ఐలుగా విధులు నిర్వహిస్తున్న జై నిర్మలాదేవి, అదనపు ఆర్ఐ మన్సూర్ అల్లిలు పాత పహాణి రికార్డులలో పేర్లు లేకపోయినా ఉన్నట్లు సృష్టించి ధరణిలో మిస్సింగ్ సర్వేనెంబర్ కింద 11 దరఖాస్తులు చేయించి భూమి ఉన్నట్లు తప్పుడు ధృవీకరణ చేసి పంపించడం జరిగిందన్నారు. నిన్న రాత్రి ఇట్టి విషయమై కలెక్టర్ మోతెలో తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించి ట్యాపరింగు చేయడం జరిగిందని నిర్ధారించారు. పలు రికార్డులు ట్యాపంరింగు చేసి ఉన్నంత అధికారులను తప్పుదోవ పట్టించిన ఆర్ఐలు జె నిర్మల దేవి, అదనపు ఆర్ఐ మన్సూర్ అల్లిలను సస్పెండ్ చేస్తున్నట్లు తదుపరి విచారణలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

రైతులకు తప్పని.. సాగు నీటి కష్టాలు

- నేలమర్రిలో ఎండిన 300ఎకరాల వరి
- బావురు మంటున్న రైతులు
- కాల్వ నీటి కోసం పడిగాపులు



నవతెలంగాణ-మునగాల

నాన్ ఆయకట్టు గ్రామాల రైతులు సాగు నీటి కష్టాలను ఎదుర్కొంటు న్నారు.నానాటికి వ్యవసాయానికి నీటి తిప్పలు అధికమౌతున్నాయి. రైతులను కరువు కష్టాలు వెంటా డుతున్నాయి. దశాబ్దాల కాలంగా రైతులు కరువు కాలాలతో కాలం ఎల్లదీస్తున్నారు. తాతల కాలంగా సాగు నీటి ఇబ్బందులతో సతమతమౌతున్నారు. సరైన నీటి వనరులు లేక రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. ఏండ్ల తరబడి కరువు కాటకాలతో కొట్టుమిట్టాడుతున్నారు. పంటలు పండి పండక, తినీతినక భూములనే నమ్ముకున్న రైతుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ఆయకట్టు రైతాంగాన్ని మినహాయిస్తే మెట్ట రైతులకు వ్య వసాయం కత్తిమీద సాములా తయారైంది. తీవ్ర వర్షాభావం లేక అతివృష్టి అనావృష్టిలు రైతును ముంచుతున్నాయి. నేటికి ప్రభుత్వాలు శాశ్వత నీటి వనరులను కల్పించటంలో విఫలమవుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండల నడి బొడ్డు నుండి నాగార్జున సాగర్ ఎడమ కాల్వ ప్రవహిస్తు న్నా ఆరు రెవెన్యూ గ్రామాలకు అ సలు సాగు నీరే అందని పరిస్థితి వుంది.దీంతో రైతాంగం భూగర్భ జలాలపై ఆధార పడుతున్నారు. వరి పంటల సాగు కోసం వేలకు వేలు అప్పులు తెచ్చి బోర్లు వేసు కున్నారు. వేసిన బోర్లు సక్సెస్ కాక పోవటంతో అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు.

మండలంలోని తాడువాయి రెవెన్యూ పరధిలో 2649 ఎకరాలు. ఎస్ఎం పేటలో 1136 ఎకరాలు. రేపాలలో 8087ఎకరాలు. నేలమర్రిలో 3361 ఎకరాలు, మాధవరంలో1587 ఎకరాలు, కలకోవ రెవెన్యూలో 1922 ఎకరాల సాగుకు యోగ్యమైన భూములున్నాయి. మొత్తం 18వేల 752.38 ఎకరాల సాగు భూమి ఉంది. అధిక శాతం రైతులు వరి పంటల పైనే ఆధార పడుతున్నారు. నీటి వనరు లేని కారణంగా వేలాది మంది రైతులు బోరు బావుల మీద ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారు. గతంలో రైతాంగం వర్షాధార పంటలుగా వేరశనగ, కంది, పెసర, ఉలవలు, జొన్నలు, అలిసంద, పిల్లి పెసర, జనుము, మినుము ఇలా అనేక పంటలను సాగు చేసేవారు. వాతావరణ పరిస్థితులు, వర్షాభావం కారణంగా రానురాను ఆ పంటలను సాగును పూర్తిగా పక్కన పెట్టి పత్తి పంటల సాగు వైపు మల్లారు. కొన్నాళ్ల వరకు పత్తి పంటలను పండించిన రైతులు 2018నుంచి ఎస్సారెస్పీ రెండవ దశ జలాలు కాల్వలో పారటం కళ్ల చూసి మురిసి పోయారు. ఇంకే ముంది రైతులు వరి పంటల సాగుపై ఆశ పుట్టింది. కాల్వ నీటికి తోడుగా గొట్టపు బావులు కూడా తవ్వుకున్నారు. చెలకలను అచ్చు కట్టి వరి సేద్యం చేపట్టం మొదలు పెట్టారు. గతంలో వ్యవసాయ బావులు, చెరువుల కిందనే సేద్యమయ్యే వరి సాగు నేడు వందల ఎకరాలకు విస్తరించింది. వాణిజ్య పంటల సాగు అంత లాభసాటిగా వుండటం లేదనే ఆలోచనతో రైతులు పొలాల బాట పట్టారు. వరి సాగుకు అనుకూలంగా అవకాశం వున్న ప్రతి చోట లక్షలకు లక్షలు వెచ్చించి బోర్లు వేశారు.ఒక బోరు వేస్తే పడలేదు. మరో బోరు వేశారు. ఇలా ఒక టికి నాల్గైదు బోర్లు వేసి అనేక మంది అప్పుల పాలైయ్యారు. విద్యుత్ కనెక్షన్లు తీసుకున్నారు. కాలం కల్సివస్తుందని శ్రీరాం సాగర్ రెండవ దశ నీరు ప్రతి ఏటా అందుతుందని ఆశ పడ్డ రైతులకు నిరాశే మిగిలింది. గత ఏడాది కాలంగా ఎస్సారెస్పీ రెండవ దశ నీరు రైతులను కంటతడి పెట్టిస్తున్నాయి. కాల్వకు 1800క్యూసెక్కుల నీరును విడుదల చేయవల్సి వుండగా నామ మాత్రంగానే నీరు వదులుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. నీటి సరఫరా సక్రమంగా లేని కారణంగా పంట పొలాలకు నీరందని పరిస్థితులు దాపురించాయి. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వా రం నుంచే ఎండలు మండి పోవ టం కాల్వ నీరు రాకపోవడంతో చే సిన రెండెకరాలు ఎండిపోయింద ని నేలమర్రి రైతు గీత కార్మికుడు కొంపెల్లి కోటయ్య చెప్పారు. వేసవి కావటంతో మాగాణి పంటలకు నీ టి అవసరాలు పెరిగాయి.శ్రీరాం సాగర్ కాల్వలు నీరు లేక ఎండి పోవటంతో భూగర్భజలాలు అడుగంటి పోయాయి. బోరుబావులు వట్టి పోయాయి.వందలాది బోర్లు ఆగాగి పోస్తున్నాయని రైతులు తెలుపుతున్నారు. కాల్వ నీటిని నమ్ముకొని రెండెకరాలు సాగు చేస్తే పూర్తి గా ఎండిపోయిందని నేల మర్రి రైతు సంద్రాల వెంకన్న తెలిపారు. వరి రైతులకు కంటిమీద కు నుకు లేకుండా అయింది. పంటలను కాపాడుకోవాలని రేయనక ప గలనక ఆరాపడుతున్నారు. బోరు బండి రప్పించి కొత్తగా బోరు వేసు కున్నా ఫలితం లేకుండా పోతుందని గ్రామ రైతులు తెలిపారు. ఎండిన పొలాలను పశువులు గొర్రెలు మేకలను మేపు తున్నారు. వున్న పొలాలు నెర్రెలు బారాయని అవి కూడా చేతి కందేది కష్టంగానే వుందటున్నారు. ఎకరానికి సుమారుగా పాతిక నుంచి 30 వేల వరకు పెట్టుబడులు పెట్టామంటున్నారు.

కనీసం తిండి గింజలు కూడా దక్కవని రైతులు మొత్తుకుంటున్నారు. శ్రీరాంసాగర్ నీటిని నమ్ముకొని పంటల సాగు చేసిన నేలమర్రి గ్రామ రైతులు నిండా మునిగారు. ఈ గ్రామంలో సుమారు 300 వందల ఎకరాల పంటలు ఎండి పోవటంతో రైతులు కంటతడి పెడుతున్నారు. ఇరిగేషన్ అధికారులు ఇచ్చిన నీటి షెడ్యూల్ అమలుకు నోచుకోవటం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మార్చి 31 వరకైనా కాల్వకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసి పంటలను కాపా డాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ఉన్న రెండెకరాలు ఎండింది: సంద్రాల వెంకన్న రైతు నేలమర్రి



నాకున్నది రెండెకరాలు. శ్రీరాంసాగర్ నీటిని నమ్ముకొని వేసంగిలో వరి పంట వేశాను.కాల్వకు నీరు రాకపోవడంతో పొలం మొత్తం ఎండిపోయింది.రెండు వేలకు మే కల మేతకు అమ్ముకున్న.ప్రభుత్వ మే ఆదుకోవాలి.

చేసిన పొలం మొత్తం ఎండింది: కొంపెల్లి కోటయ్య- రైతు నేలమర్రి



కాల్వకు నీరు రాక చేసిన రెండెకరాల పొలం ఎండిపోయింది. నేను గీత కార్మికున్ని పది పరక సంపాదించి పొలానికి పెట్టుబడి పెట్టాను. గిద్దెడు గింజలు కూడా పండకుండా పోయింది. 50వేలు పెట్టు బడులు పెట్టి నిండా మునిగాను.

సరిపడానీటిని విడుదల చేయాలి: వుదుం కృష్ణ- బీఆర్ఎస్ నాయకులు



శ్రీరాంసాగర్ కాల్వకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలి. ప్రభుత్వ నిర్వాకం వలన రైతులు నిండా మునిగారు. ఇప్పటికే వందలాది ఎకరాల పం టలు ఎండిపోయాయి. రైతాంగం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. పొలాలు ఎండిపోతుంటే ప్రభుత్వం ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. తక్షణమే నీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలి.



విద్యార్థులకు ఆట వస్తువులు అభినందనీయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువులు అందించడం అభినందనీయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు, రాయినిగూడెం మాజీ సర్పంచ్ మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి మెమోరియల్ పాఠశాలలో మేకన బోయిన సందీప్ జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, సైదమ్మల సహకారంతో ఒక లక్ష 20 వేల రూపాయల విలువైన ఆట వస్తువులను రిబ్బన్ కట్ చేసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆట వస్తువులను పిల్లలు సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించి గ్రామానికి, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మండల విద్యాధికారి శేష గాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం హర్షించదగిన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిరగాని యాకయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, వార్డు మాజీ కౌన్సిలర్ ఎడ్ల గంగాభవాని యాదవ్, సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, విద్యా కమిటీ చైర్మన్ ఎల్గూరి వినోద, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జిల్లా పల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, దండ వెంకటరెడ్డి, కొప్పుల రజిత, మద్దెల జ్యోతి, పార్టీ త్రీ టౌన్ కార్యదర్శి చెట్లంకి యాదగిరి, సూర్యాపేట రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, టూ టౌన్ కార్యదర్శి పిండిగా నాగమణి, నాయకులు చెరుకు సత్యం, నారాయణ వీరారెడ్డి, నల్ల మేకల అంజయ్య, కామల్ల లింగయ్య, పందిరి సత్యనారాయణ రెడ్డి, బోళ్ల నాగేందర్ రెడ్డి, మందడి రామ్ రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎలుగూరి వెంకటేశం, ఎల్గూరి వీరయ్య గౌడ్, వెలగబోయిన మధు, రాయినిగూడెం మాజీ సర్పంచ్ ముత్యాల సైదులు, సందన బోయిన కనకయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు చిత్తలూరి కృష్ణ, ముత్యాల పిచ్చయ్య పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సువెన్ ఫార్మా సేవలు అభినందనీయం

- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

విద్యాభివృద్ధి కోసం సువెన్ ఫార్మాస్యుటికల్స్ చేసే సామాజిక సేవ కార్యక్రమాలు అభినందనీయమని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. సువెన్ ఫార్మా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా అక్షర ఫౌండేషన్ ద్వారా బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సువెన్ ఫార్మా పరిసర ప్రాంత విద్యార్థులకు ఆయన చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. సువెన్ ఫార్మా కంపెనీ ఎన్నో మెడికల్ క్యాంపులు, మంచినీటి సౌకర్యాలను కల్పించిందని పేర్కొన్నారు. విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులపై ఆర్థిక భారం పడవద్దు అనే ఉద్దేశంతో, పేద విద్యార్థులు ఎక్కువగా చదువుకోవాలని సదాశయంతో సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా చెక్కుల పంపిణీ చేపట్టడం హర్షనీయమన్నారు. సూర్యాపేటలో షీటీం, భరోసా సెంటర్ ను సువెన్ ఫార్మా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సువెన్ ఫార్మా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ రమేష్ బాబు మాట్లాడుతూ సూర్యాపేట పురపాలక సంఘ పరిధిలోని ఉన్నత పాఠశాలలో జాన్యా ఫౌండేషన్ ల్యాబ్ ఇన్ బాక్స్ ద్వారా మ్యాథమెటిక్స్, కెమిస్ట్రీ, ఫిజిక్స్ తదితర విభాగాలలో ప్రయోగాల ద్వారా శాస్త్రీయ విద్యా విధానాన్ని సువెన్ ఫార్మా ఆధ్వర్యంలో అందిస్తున్నామని వివరించారు. అగస్త్య ఫౌండేషన్ ద్వారా మొబైల్ సైన్స్ ల్యాబ్ తో పాఠాలను ప్రయోగాత్మకంగా ఉన్నత పాఠశాలలో సైన్స్ పట్ల విద్యార్థుల ఆసక్తిని పెంపొందించే విధంగా ప్రయోగాల ద్వారా వివరిస్తూ భవిష్యత్తులో సైన్స్‌పై విద్యార్థులు పట్టు సాధించేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. సువెన్ ఫార్మా పరిసర ప్రాంతాలలో పేద గిరిజన విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు బూట్లు, టైలు, బెల్టులు, బ్యాగులు, నోటు పుస్తకాలు చెప్పారు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి మేక నాగేశ్వరరావు, అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు యాస రామ కుమార్ రెడ్డి, సువెన్ సీనియర్ మేనేజర్ వెంకటరమణ, డిప్యూటీ మేనేజర్ సైదులు, ఫెసిలిటీ మేనేజర్ జీవన్ నాయక్, మహేష్, వివిధ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


శ్రమ దోపిడీ లేని సమాజాన్ని నిర్మిద్దాం



నవతెలంగాణ-చివ్వెంల

శ్రమ దోపిడి లేని సమాజాన్ని నిర్మించాలని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'గౌరవంగా జీవించడం మా హక్కు' అనే అంశంపై నిర్వహించిన సెమినార్ కు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 1857 మార్చి 8న అమెరికాలోని న్యూయార్క్ పట్టణంలో కుట్టు మిషన్ నడిపే మహిళలు శ్రమ దోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. పని ప్రదేశంలో మహిళలకు సౌకర్యాలు, పని గంటల తగ్గింపు, శ్రమదోపిడికి వ్యతిరేకంగా పోరాటం చేసిన సందర్భంగా146 మంది మహిళలను అప్పటి ప్రభుత్వం కాల్చి చంపిందన్నారు. నాటి నుండి ప్రపంచవ్యాప్తంగా మహిళలు మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారని అన్నారు. ప్రస్తుతం పని ప్రదేశాలలో మహిళలను శ్రమదోపిడీకి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా సగం వేతనమే ఇస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి మహిళలకు భద్రత, భరోసా కరువైందన్నారు. మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం, భ్రూణ హత్యలు, కులం దురంకార హత్యలు, అణిచివేతకు వ్యతిరేకంగా మహిళాలోకం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగళ్ళ వెంకటచంద్ర అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్ లో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర మంగమ్మ, పిండిగ నాగమణి, త్రివేణి, షేక్ కతీ జాబి, ఆవు దొడ్డి భాగ్యమ్మ పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు ఎస్సారెస్పీ స్టేజ్-2 నీరందించాలి: కలెక్టర్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఎస్సారెస్పీ స్టేజ్-2 ద్వారా సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ నియోజకవర్గలోని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించడానికి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరం నుండి ఇరిగేషన్ అధికారులు ,రెవెన్యూ, పోలీస్ వ్యవసాయ శాఖ అధికారులతో వేబేక్స్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించడం జరుగుతుందని రైతులు నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇరిగేషన్ అధికారులు, రేవెన్యు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలని పగలు, రాత్రి సమయాలలో కూడా కాలువల వెంట తిరుగుతూ పరిశీలించాలని, కొందరు రైతులు కాలువల వెంట మోటార్లతో నీటిని వృధా చేస్తున్నారని అటువంటి పరిశీలించి అరికట్టాలని తెలిపారు. అలాగే విద్యుత్ శాఖ అధికారులు ఇల్లీగల్ గా లైన్లకు కరెంటు వైర్లు తగిలించి మోటార్లతో నీటిని తోడివేస్తారని విద్యుత్ శాఖ అధికారులు కూడా కరెంటు లైన్ల వెంట పరిశీలిస్తూ తగిలిచ్చిన వైర్లను తొలగించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులు ప్రతిరోజు నీటి వినియోగాన్ని పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ఇరిగేషన్ అధికారులు రానున్న పది రోజులు జాగ్రత్తగా క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎస్పీ శివధర్మతేజ, డిసి ప్రేమ్చంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె సత్యనారాయణ , వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు కోసం జీవితాలను కోల్పోవద్దు

- జిల్లా అదనపు కలెక్టర్ పి.రాంబాబు




నవతెలంగాణ-సూర్యాపేట

యువత క్షణం మత్తు కోసం జీవితాలను కోల్పోవద్దని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. జిల్లా మహిళా శిశు, దివ్యాంగుల, వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీ మీటింగ్ హాల్లో నషా ముక్త్ భారత్ అభియాన్ (మిషన్ పరివర్తన్)లో భాగంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. దేశం, సమాజం అభివృద్ధిలో యువత ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది కాబట్టి మాదకద్రవ్యాల నుండి మీరు, మీ స్నేహితులు, మీ బంధువులు దూరంగా ఉండి సమాజం,దేశం అభివృద్ధి చెంది ప్రజలందరు సంతోషంగా జీవించాలని ఆకాక్షించారు. డాక్టర్ లు సమాజాన్ని కాపాడే వృత్తిలో ఉన్నందున మాదకద్రవ్యాల వల్ల జరిగే నష్టాలను ప్రజలకు ఎక్కువ అవగాహన పర్చాలని సూచించారు. తదుపరి విద్యార్థులతో కలిసి మాదక ద్రవ్య రహిత జిల్లా గా మార్చేందుకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో లో జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, డి యం హెచ్ ఓ కోటాచలం, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జయలత, సూపరిటీడెంట్ సత్యనారాయణ,సి ఐ రామకృష్ణ,ఎక్సజ్ ఎస్ ఐ రామకృష్ణ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- ఆర్డీఓ సూర్యనారాయణ



నవతెలంగాణ-మునగాల

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ సూచించారు. బుధవారం తహసీల్దారు కార్యాలయం నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌజ్ పనులను తహసీల్దారు వలిగొండ ఆంజ నేయులుతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నిర్మాణ పనులను త్వర గా పూర్తి చేసే విధంగా చూడాలన్నారు. అనంతరం మునగాల రెవిన్యూ పరిధిలోని బరాకత్ గూడెం నుండి కృష్ణానగర్ వెళ్లే దారిలో ఆర్ 9 లిఫ్ట్ ఇరిగేషన్ కొరకు ప్రాథ మిక సర్వే జరుపుతున్న ఏరియా ను ఆయన పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మునగాల తహసీ ల్దార్ వలిగొండ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నారపరాజు రామారావు, మండల సర్వేయర్ కె సరిత, ఖాజా, భాస్కర్ పాల్గొన్నారు.

రేపు ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-గరిడేపల్లి

గ్రామ పంచాయతీ వర్కర్స్ సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 7న తెలంగాణ రాష్ట వ్యాప్తంగా ఎంపీడీఓ కార్యాలయాల ముందు గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఏర్పాటు తల పెట్టిన ధర్నాను గ్రామ పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చెయ్యాలని సీఐటీయూ జిల్లా నాయకులు యస్ కె యాకూబ్ కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగుల వలె ప్రతినెల వేతనాలు చెల్లింపులు చేస్తామని ప్రకటించినప్పటికీ అది అమలు కాలేదు ఇప్పటివరకు ఎన్ని నెలల బకాయి వేతనాలు ఉన్నాయో ప్రతి పంచాయతీల వారీగా వివరాలు సేకరించి ఈనెల ఏడవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాల నిర్వహించి ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించాలని వెంటనే చెల్లింపులు చేయాలని హామీ తీసుకునే విధంగా ధర్నా నిర్వహించాలని కావున గ్రామ పంచాయితీ కార్మిక ఉద్యోగులు పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.

ఉత్సాహ భరితంగా క్రికెట్ పోటీలు

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ ప్రీమియర్ లీగ్-2 ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ పోటీలు కోదాడ పట్టణంలోని కటకమ్మ గూడెం బైపాస్ రోడ్‌లో గల మైదానంలో గత 3 రోజుల నుంచి హోరాహోరిగా సాగుతున్నాయి. బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా జగ్గయ్యపేట, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, సూర్యాపేట, హుజూర్నగర్ పట్టణ పోలీస్ టీం మదర్ తెరిసా యూత్ జట్లు పోటీల్లో పాల్గొన్నాయి.

నాటిన ప్రతి మొక్కనూ రక్షించాలి

- ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ-నూతనకల్

వన నర్సరీతో పాటూ హరిత వనంలో నాటిన ప్రతి మొక్కనూ రక్షించాలని బాధ్యత సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోనీ నర్సరీ కేంద్రాన్ని పరిశీలించారు. పల్లె ప్రకృతివనం, హరితహారంలో భాగంగా నాటిన మొక్కలకు ఈ వేసవి సీజన్లో నీటి ఎద్దడి నుండి మొక్కలను కాపాడి వాటికి సరిపోయే నీటిని తరచుగా అందించాలని సూచించారు. ఎండిపోయిన మొక్క ప్రదేశంలో మరొక నూతన మొక్కను నాటాలని తెలిపారు. రెండు కిలోమీటర్ల మేరకు మోటార్ సైకిల్‌పై ప్రయాణం చేసి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనులు చేసే ప్రదేశంలో కూలీలకు పూర్తిగా మౌలిక సదుపాయాలను కల్పించాలని అన్నారు వేసవి కాలంలో నీడ, త్రాగునీటి సదుపాయాన్ని కల్పించాలని సూచించారు. ఎండ తీవ్రతను గమనించి ఉదయం మాత్రమే పని చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పని కోరిన ప్రతికూలీకి పని కల్పించి కూలీల సంఖ్య పెంచాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేయనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అదే సందర్భంలో పాఠశాలల్లో కొనసాగుతున్న స్వపరిపాలన దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు. చిన్నారులు ఉన్నత అధికారుల వేషధారణ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో విద్యార్థుల క్రమశిక్షణతో విద్య ను అభ్యసించి తాను అనుకున్న లక్ష్య సాధన కోసం కృషి చేసి ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. పరీక్ష రాసే విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేస్తానని హామీ ఇచ్చారు పదవ తరగతిని విద్యార్థులకు 10/10 జీపీఏ సాధించే విధంగా తరగతి గది లో విద్యార్థులకు ప్రేరణ అంశాలను బోధించారు. రాష్ట్రంలోనే జిల్లా పదవ తరగతి ఉత్తీర్ణతలో ప్రథమ స్థానంలో ఉండే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు విద్యార్థులకు సూచించారు. విద్యలో వెనకబడిన విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా బోధించాలని సూచించారు.జాతి నిర్మాణం జరిగేది పాఠశాలల్లోనే కాబట్టి విద్యార్థులకు పాఠ్యాంశాలతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలను బోధించాలని సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం మెనూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీత, మండల విద్యాశాఖ అధికారి రాముల నాయక్, ఏపిఓ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి రవి శర్మ పాల్గొన్నారు.

ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండొద్దు

- మహిళల ఫిర్యాదులు, కేసులపై వేగంగా పని చేయాలి
- మెడికల్ సర్టిఫికెట్స్, పోస్టుమార్టం సర్టిఫికెట్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్ తీసుకోవడంలో జాగ్రత్తలు పాటించాలి
- ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



నవతెలంగాణ-సూర్యాపేట

కేసులు, పిర్యాదులు పెండింగ్ లేకుండా పని చేయాలని, నాణ్యమైన దర్యాప్తు చేయాలని ఎస్పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ నాగేశ్వరరావుతో కలిసి నిర్వహించిన జిల్లా పోలీసు అధికారుల నెలవారి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సంభందిత పిర్యాదులపై త్వరగా, కేసులపై వేగంగా స్పందించాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. నేరాల నివారణ కోసం జిల్లా వ్యాప్తంగా కార్డన్ అండ్ సెర్చ్‌లు, తనిఖీలు, పటిష్టమైన పెట్రోలింగ్, పోలీస్ బీట్స్ నిర్వహించాలని పేర్కొన్నారు. అనుమానితుల కదలికలు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు. కోర్టులతో, కోర్టు అధికారులతో సమన్వయంగా పని చేయాలని సూచించారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పోలీసు వాహనాల నాణ్యతను పరిశీలించారు. వాహనాలు కడిషన్‌లో ఉండాలని తెలిపారు.

నూతన సాంకేతిక సాధనాలు అందజేత..

జిల్లాలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్‌లకు నూతన కంప్యూటర్స్, ట్యాబ్‌లు ఇతర సాంకేతికత సామాగ్రిని ఎస్పి అందించారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందించడం, కేసుల దర్యాప్తులో వేగంగా పని చేయడం, తనిఖీలు నిర్వహిస్తూ ఎన్ఫోర్స్మెంట్ సమర్థవంతంగా నిర్వర్తించడంలో భాగంగా రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుండి అందిన సాంకేతికత సామాగ్రిని స్టేషన్‌ల ఎస్సైలకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల డాక్టర్స్ ఫోరెన్సిక్ సైన్స్, వైద్యుల రిపోర్ట్స్ పొందడం అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జనార్దన్ రెడ్డి, సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ రవి, కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, డిసిఆర్‌బి డీఎస్పీ మట్టయ్య, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్, డిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ హరిబాబు, జిల్లాలో ఉన్న సర్కిల్ ఇన్స్పెక్టర్‌లు రాజశేఖర్, రజిత రెడ్డి, రాము, రామకృష్ణా రెడ్డి, శ్రీను, రఘువీర్ రెడ్డి, చరమంద రాజు, లక్ష్మినారాయణ, యస్సైలు, సిబ్బంది, ఐటీ కోర్ ఆర్.యస్సై రాజశేఖర్ పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ డైరెక్టర్‌గా శంకర్



నవతెలంగాణ-హుజూర్‌నగర్

సూర్యాపేట జిల్లా రిటైర్ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అండ్ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు నారగోని శంకర్ ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డైరెక్టర్గా నియామకం అయ్యారు కేంద్ర ప్రభుత్వ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ శంకర్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి డైరెక్టర్‌గ నియమించింది ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ తాను చేస్తున్న సామాజిక సంఘసేవ కార్యక్రమాలను గుర్తించి హ్యూమన్ రైట్ సంస్థ డైరెక్టర్ గ నియమించటం సంతోషకరమన్నారు భవిష్యత్తులో తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు మానవ హక్కుల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు ఈ సందర్భంగా శంకర్ ను పలువురు స్నేహితులు మిత్రులు అభినందించారు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
గురువారం | మార్చి 06, 2025 | www.navatelangana.com

సిరిపురం చేనేత సహకార సంఘం పాలకవర్గం పునరుద్ధరణ

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని సిరిపురం చేనేత సహకాం సంఘం పర్సన్ ఇన్‌చార్జి బాధ్యతలను రద్దు చేస్తూ పాత పాలకవర్గాన్ని పునరుద్ధరిస్తూ బుధవారం చేనేత జౌళి శాఖ కమిషనర్ ఆదేశాలతో యాదాద్రి భువనగిరి జిల్లా చేనేత జౌళి శాఖ ఏడీ (ఆర్‌డీడీ) పద్మ ఉత్తర్వులు జారీ చేయడంతో పాటు సిరిపురం చేనేత సహకార సంఘం అధ్యక్షులుగా అప్పం రామేశ్వరంకు, మిగతా పాలకవర్గానికి అధికారికంగా బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం చేనేత సహకారసంఘం అధ్యక్షులు అప్పం రామేశ్వరం, ఉపాధ్యక్షులు రాపోలు లక్ష్మమ్మ, ప్రధాన కార్యదర్శి జెల్లా లక్ష్మీనారాయణ, కోశాధికారి ఏలే నరసింహ, కార్యవర్గ సభ్యులు రాపోలు రమేష్, గుండు రాజు, రాపోలు పాపయ్య, సంగిశెట్టి వెంకటమ్మ, అప్పం శీను, రాపోలు శ్రవణ్‌కుమార్ పాల్గొన్నారు.

పశుగ్రాసానికి ట్యాంకర్లతో నీరు

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండల కేంద్రానికి చెందిన రైతు రేగు కనకయ్య సేద్యం చేసిన పదిగుంటల పశుగ్రాసం పంట భూగర్భ జలాలు అడిగంటి పోయిన కారణంగా ఎండిపోతుండగా ఆర్థిక భారాన్ని సైతం లెక్కచేయకుండా ట్యాంకర్ల ద్వారా నీరందిస్తున్నారు. దీంతో రైతు రేగు కనకయ్య తన ఆవేదన వ్యక్తం చేశారు. కాలువల ద్వారా రాజపేట మండలానికి నీరు రాకపోవడంతో, వరి ఇతర పంటలతో పాటు పశుగ్రాసం కూడా ఎండిపోతుందని దీంతో పశువుల మేత కూడా అందించని దుస్థితిలో మండల రైతులు ఉన్నారన్నారు. కాల్వల ద్వారా సాగు జలాలు అందిస్తామని పాలకులు ఓట్లు దండుకొని రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని న్యాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

రూ.5వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామానికి చెందిన కొన్నే కమలమ్మ అకాలమరణం చెందగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారి కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఆ సాయాన్ని మాజీ వార్డు సభ్యులు నాగపూరి కృష్ణ వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులకు గుర్తింపు కార్డులు పంపిణీ

నవతెలంగాణ-వలిగొండ



మండలవ్యాప్తంగా వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీఓ జితేందరరెడ్డి చేతుల మీదుగా కార్మికులకు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి. తుర్కపల్లి సురేందర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా గ్రామ పంచాయతీ కార్మికుల బతుకుల్లో మార్పు రావడం లేదన్నారు. వారి సమ స్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. సీఐటీయూ పోరాట ఫలితంగా కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదలై, ఐడెంటి కార్డు సాధించుకున్నామని తెలిపారు. ఈనెల 7న ఎంపీడీఓ ఆఫీస్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేఆయలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు రాధార పు నాయకులు ఎడవల్లి ఎల్లమయ్య, కొండే నరసింహ, గంగాపురం సురేందర్, ముక్కుర్తిరాములు, బోడ వెంకటేశం, కందులలింగస్వామి, సూరారంమధు, చెరుకుఅంజయ్య, పోలేపాకలలిత, పావురాలశ్రీను, కలుకూరిస్వామి, నీలంరాజు, రాములు, ఎల్లంకిస్వామి, ఉక్కుర్తి పుష్ప, రేణుక, శ్రీరాములు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల కృష్ణ-కుసుమ దంపతులకు సన్మానం

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గాంధీపార్కు ఆవరణలో శివరాత్రి సందర్భంగా శివపార్వతి కల్యాణం వైభవంగా నిర్వహించిన ఉప్పల కృష్ణ-కుసుము, కేదార్‌నాథ్-దీపిక దంపతులను బుధవారం పట్టణకేంద్రంలోని శ్రీ సీతా రామచంద్రస్వామి దేవాలయంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ మాజీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, నాయకులు దండ అరుణ్‌కుమార్, తాడూరి పరమేశ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఉడుగు మల్లేశ్‌గౌడ్, అన్నమోని గోవిందరాజు, దాడి సురేందర్‌రెడ్డి, నల్ల పర్వతాలుయాదవ్, జక్కర్తి శేఖర్, పస్తం గంగరాములు, పిల్లలమర్రి యాదగిరి, బొడ్డు రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలి మహాసభలను విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో మార్చి 9న జరుగు పద్మశాలి మహాసభకు అధిక సంఖ్యలో పద్మశాలీలు పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు చిక్కా వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మండలకేంద్రంలోని పద్మశాలి సంఘం కార్యాలయంలో మహాసభల ప్రచార పోస్టర్ ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. చేనేతకార్మికుల సమస్యలు, ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాల గురించి కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్, జిల్లా నాయకులు సుల్తాన్ పురుషోత్తం, రచ్చ గోవర్ధన్, పట్టణ అధ్యక్షులు నోముల యాదగిరి, మండల ప్రధానకార్యదర్శి గాడిపల్లి ఉదయ్‌కుమార్, నాయకులు ఎలగందుల శ్రీనివాస్, రచ్చ భిక్షపతి, పెంట శంకరయ్య, గర్దాస్ లింగయ్య, దేవదాసు, కృష్ణమూర్తి, దయానందం, రమేష్, బొజ్జ వెంకటేష్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు ప్రారంభం

- 6,289 మంది హాజరు, 324 మంది గైర్హాజరు

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. 6613 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 6289 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 324 మంది విద్యార్థులు గైరాజరయ్యారు. ఒకరు బ్లాంక్ ఓఎంఆర్ ఉపయోగించుకున్నారు. అందులో 4933 మంది జనరల్ విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 4293 మంది విద్యార్థులు పరీక్షలు హాజరు కాగా 140 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1680 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 1496 మంది పరీక్షలకు హాజరయ్యారు. 1084 మంది హాజరుకాలేదు.

అయ్యప్ప సన్నిధిలో అన్నదానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ చైర్మెన్ మొరిగాడి వెంకటేష్‌గౌడ్ హాజరై అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పత్తి వెంకటేష్, కుమార స్వామి, శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీకాంత్, ఎం. వెంకటేష్, భక్తులు పాల్గొన్నారు.

మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మోత్కూర్

చెట్టుకు ఉరేసుకుని మృతిచెందిన సంఘటన మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలో చోటు చేసుకుంది. మున్సిపల్‌కేంద్రానికి చెందిన బీసు లింగస్వామి,(55,) మూడేండ్ల కింద బండిపై వెళ్తుండగా బండి నుంచి కింద పడడంతో తలకు బలమైన గాయాలు తలిగి, కోమాలోకి వెళ్లాడని, అప్పటి నుంచి ఆయన మానస్థితి బాగాలేక మనస్థాపానికి గురయ్యాడు. చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడని, మృతుని భార్య, పోలీసులకు తెలిపింది. భర్త మృతి పట్ల ఎవరు మీద ఎలాంటి అనుమానం లేదు. న్యాయం చేయాలని దరఖాస్తులో కోరారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) ప్రజాచైతన్య పాదయాత్రను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి .జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఈనెల 23 నుండి 28 వరకు మండలవ్యాప్తంగా నిర్వహించే ఆ పార్టీ ప్రజా చైతన్య పాదయాత్రను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని ఆ పార్టీ మండల కార్యాలయంలో పాదయాత్ర జయప్రదం కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో దశాబ్దాల కాలంగా పేరుకుపోయిన ప్రజా సమస్యల్ని పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 24 గ్రామాలు, ఆరు రోజులు, 135 కిలోమీటర్లు పాదయాత్ర చేసి సమస్యల్ని గుర్తించడం జరుగుతుందన్నారు. రామన్నపేట నియోజకవర్గాన్ని పునరుద్ధరించాలని, ప్రభుత్వాస్పత్రిని 100 పడకలుగా మార్చి నూతన భవనం నిర్మించాలని, ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు



ప్రకటించాలని కోరారు. ధర్మారెడ్డి పల్లి, పిల్లాయిపల్లి కాలువలను పూర్తి చేసి అన్ని గ్రామాలకు సాగు నీరు అందించాలని డిమాండ్ చేశారు. మండలంలో అస్తవ్యస్తంగా ఉన్న లింకు రోడ్లన్నింటిని బీటీరోడ్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలను అర్హులందరికీ అందించాలని, గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని నిర్వహించే పాదయాత్రకు ప్రజలందరూ మద్దతిచ్చి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు పైల్ల ఆశయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, జల్లెల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయినిఆనంద్, కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు గొరిగే రజిత, గొరిగే సోములు, గాదె నరేందర్, ఎండి రషీద్, భావండ్లపల్లి బాలరాజు, వేముల సైదులు, మేడి గణేష్, పులిభిక్షం తదితరులు పాల్గొన్నారు.

మురళీకృష్ణునిగా లక్ష్మీనరసింహుడు



- వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా బుధవారం లక్ష్మీనరసింహస్వామిని మురళీకృష్ణునిగా అలంకరించి తిరు వీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శనం గావించారు .భగవానుడు శ్రీకృష్ణ అవతారంలో మురళీకృష్ణునిగా తన దివ్యమైన వేణుగానంతో సమస్త ప్రాణకోటికి చైతన్యాన్ని జ్ఞానాన్ని ముక్తిని అందించిన విలక్షణమైనతత్వంగా భాగవతంలో సూచిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం పొన్నవాహన సేవలో యాదాద్రీశుడు ఊరేగాడు అర్చకబృందం పారాణికులు అత్యంత వైభవంగా ఊరేగింపు వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అనువంశిక ధర్మకర్త నర్సింహమూర్తి, ఆలయ ఈవో ఏ.భాస్కరరావు, అర్చక బృందం అధికారులు పాల్గొన్నారు

కొనసాగుతున్న సంగీత ధార్మికసభలు

ఉత్సవాల్లో భాగంగా దేవస్థానం ఆధ్వర్యంలో సంగీత సాహిత్య ధార్మికసభలో ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. బుధవారం 6గంటల నుండి 7.20 వరకు కార్వాన్‌కు చెందిన విశ్వ ఆంజనేయ భక్త సమాజంతో భజన శ్రీ యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి మహిళా భజన మండలి తో భజన, ఆస్థానం వారితో మంగళవాయిద్యం, వైదిక ప్రార్థన ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు హైదరాబాద్‌కు చెందిన మానస చిన్నప్పతో ఉపన్యాసం 10 గంటల నుండి 11:30 వరకు చేర్రోలు హరి నారాయణ దాసుతో హరికథ మధ్యాహ్నం 11:30 నుండి 12 :15 వరకు స్వర్ణరాజ్ అకాడమితో భక్తి సంగీతం మధ్యాహ్నం 12:15 నుండి 1:00 వరకు మెరుగురాఘవేంద్రతో తబలవాద్యం సాయంత్రం సాయంత్రం 6 గంటల నుండి 9 గంటల వరకు ప్రముఖజానపద సినీ నేపథ్యగాయని తేలు విజయతో భక్తి సంగీత కార్యక్రమం ఉత్సాహభరితంగా నిర్వహించారు.

ఆరునెలలకోసారి రెన్యువల్ చేయించుకోవాలి

నవతెలంగాణ-మోత్కూరు

సంఘం సభ్యులు సంఘం నుండి పంట రుణాలు తీసుకున్నవారు ప్రతి ఆరు నెలలకు ఒకసారి తమ అప్పులను7శాతం సాధారణ వడ్డీ చెల్లించి రెన్యువల్ చేసుకోవడంతో సకాలంలో చెల్లించిన వారు సాధారణ వడ్డీతో 3శాతం రీబేటు బ్యాంకు ఖాతా నుండి రైతు అప్పు ఖాతాలో జమ చేయబడుతుందని సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మోత్కూర్ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘం నుండి కొత్తగా పంట రుణాలు తీసుకున్న వారు, పంట రుణ మాఫీ అయిన వారికి తిరిగి అప్పు తీసుకోవడానికి ఈ నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసు కోవాలన్నారు. రైతులు, సంఘం సభ్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి కే.వరలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

రూ.85 కోట్ల పెండింగ్ పాలబిల్లులను వెంటనే చెల్లించాలి

- 11న కలెక్టరేట్ ముందు పాలరైతుల ధర్నాను విజయవంతం చేయండి
- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

పాల రైతులకు మదర్‌డెయిరీ 5బిల్లులు, విజయడెయిరీ 4బిల్లులు బకాయి పడ్డ మొత్తం 85 కోట్ల రూపాయలను వెంటనే పాల రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మాటూరి బాలరాజుగౌడ్ సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరి మండలం నమాత్‌పల్లి పాల సహకార సంఘం వద్ద పాలరైతులతో కలిసి ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ వ్యవసాయంరంగం తర్వాత రైతులకు పాడి పరిశ్రమ బతుకుదెరువుగా ఉందన్నారు. అట్లాంటి ఉపాధినిస్తున్న పాడిపరిశ్రమను పాలక ప్రభుత్వాలు అనుసరించిన తప్పుడు విధానాలవల్ల నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శించారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించిన మదర్‌డెయిరీ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని, అందుకు సంస్థను గట్టెక్కించాలంటే సంస్థ ఆస్తులను అమ్మాల్సి వస్తుందని మదర్‌డెయిరీ చైర్మెన్ ప్రకటించడాన్ని తీవ్రంగా



ఖండించారు. పాల ఉత్పత్తికయ్యే ఖర్చులను, పెరుగుతున్న ఇతర ముడి సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని పాల రేట్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాలసంఘం చైర్మెన్ నాగు క్రాంతికుమార్, మాజీ చైర్మెన్ జిట్ట సత్తిరెడ్డి, మాజీ చైర్మెన్ ఎల్లాంల వెంకటేశం, మాజీ పాలసంఘం సెక్రెటరీ అతికం మధు, జిట్ట రాజిరెడ్డి, జిట్ట రవీందర్‌రెడ్డి, నాగు నర్సింగరావు, ఉడుత సిద్ధులు, జిట్ట చంద్రారెడ్డి, కంబాల పల్లి జంగయ్య, ఎల్లాంల వెంకటేశం, (తాతయ్య) ఎల్లాంల జంగయ్య, ఎల్లాంల ఐలయ్య పాల్గొన్నారు.

10వతేదీ నుండి 25వరకు ప్రజాచైతన్య యాత్ర

- పీఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారు గోవర్ధన్

నవతెలంగాణ-భువనగిరి

మార్చి 10 నుండి 25 వరకు ప్రజానాట్యమండలి ప్రజా చైతన్య యాత్రను జయప్రదం చేయాలని చేయాలని పీఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారు గోవర్ధన్ కోరారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో ప్రజా



చైతన్యకళాయాత్ర పోస్టర్‌ను ప్రజానాట్య మండల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. స్థానిక ఎన్నికల్లో ప్రజాసమస్యలపై పోరాడే అభ్యర్థులను గెలిపించాలన్నారు. గ్రామ అభివృద్ధిని సాధించాలని, అవకాశవాదులను, స్వార్థపరులను ఓడిద్దామని తెలిపారు. ప్రజానాట్యమండలి కళ కళ కోసం కాదు.. కళ ప్రజల కోసం, కళాప్రగతి కోసం అన్నారు. ప్రజల బాధలు గాథలను కళారూపాలతో ప్రదర్శిస్తూ, ప్రజలను చైతన్యం చేస్తూన్నామన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించే పాలకవర్గాలకు పాటనే పోరాట ఆయుధంగా మలచి ముందుకుపోతుందన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాటం నుండి నేటి సామాజిక అంశాలపై పోరాటాల వరకు తెలుగు నేలపై ప్రజానాట్యమండలి పాత్ర అద్వితమైనదన్నారు. అక్షరాస్యత ఉద్యమంలో వేలాది మంది కళాకారులు..లక్షలాది మంది నిరక్షరాస్యులకు అక్షరదీపాలై వెలుగు నింపారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు నిస్వార్థంగా, నిజాయితీగా ప్రజలకు సేవ చేసే ప్రజా నాయకులను ఎన్నుకోవాలన్నారు. ఓటర్లను కొనుగోలు చేసి మద్యంతో గ్రామాల్లో ఏరులై పాలించి గెలిచి గెద్దెనక్కి మనల్ని దోచుకునేందుకు పాలకులు కొందరు చూస్తున్నారన్నారు. పీఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలను చైతన్యం చేసేందుకు యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా 17 మండలాల్లో ప్రజానాట్యమండలి మార్చి 10వ తేదీ నుండి 25 వరకు ప్రజాచైతన్య కళాయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యాత్ర జయప్రదంకోసం కళాభిమానులు, గ్రామీణ ప్రజలు రాజకీయాలకతీతంగా అందరు సహకరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివకుమార్, రాష్ట్ర కమిటీ సభ్యులు దేశాపాక రవి, జిల్లా ఉపాధ్యక్షులు కొలుపుల వివేకానంద, గంటెపాక శ్రీకృష్ణ, తుర్కపల్లి నరేష్ పాల్గొన్నారు.

రైతుసంఘం మండలమహాసభ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలకేంద్రంలో మంగళవారం తెలంగాణ రైతుసంఘం మండల మహాసభ కమిటీని ఎన్నుకున్నారు. మండలఅధ్యక్షునిగా ఎనగల్ల రాజప్ప, ఉపాధ్యక్షులు ధీరావత్ విట్టల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి గుర్రం పద్మారెడ్డి, సహాయ కార్యదర్శిగా కూర వెంకటేష్, ఈ ఎన్నిక రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు కొల్లూరు రాజయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలాగని సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా జిక్కా దయాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రైతుసంఘం మండలఅధ్యక్షులు ఎనగల్ల రాజప్ప మాట్లాడుతూ ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తుందని, రైతులేనిదే రాజ్యం లేదన్నారు. మండలఅధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కోసం నిరంతరం కష్టపడతానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రైతుల బాధలు తీరుస్తానని తెలిపారు.

ఘనంగా ఉప్పల రమేశ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రాజపేట



రాజపేట మండల జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, యాదగిరిగుట్ట లోటస్ టెంపుల్ శ్రీ వాసవి నిత్యాన్న సత్రం కార్యదర్శి ఉప్పల రమేష్ జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి ఘనంగా జరిగాయి. రాజపేట మండల ఆర్యవైశ్యులు, పట్టణ రఘునాథపురం ఆర్యవైశ్యులు, జర్నలిస్టులు, తోటిస్నేహితులు, బంధువులు, ఆప్తులు వర్తక వ్యాపారస్తులు, నాయకులు ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. కేక్ కట్ చేయగా పుష్పగుచ్చం, శాలువాలు, ప్రత్యేక బహుమతులతో సత్కరించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిర ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ గోత్రనామార్చన పూజలు జరిగాయి.

అంతర్జాతీయ మహిళా పోరాట దినం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినోత్సవాన్ని పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆలేరు మండలం మదనపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు ఆర్.సీత మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధిలో ఉంటేనే సమాజాభివృద్ధికి అనేది సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు పద్మ శశిరేఖ, జిల్లా సహాయ కార్యదర్శి తమ్మడి మాధవి, డివిజన్ నాయకురాలు తమ్మడి ఉమ, కడకంచి అనిత, కడకంచి పద్మ, బేతి లక్ష్మి దార సుగుణ, విద్యగిరి పద్మ అయిల మేఘమాల, కొమ్మిడి లత, బోయిని సుజాత, జంగ ప్రేమలత, పద్మ సుస్మిత, దొప్ప భాగ్య, బండి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-రాజపేట

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో విద్యార్థుల ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాల స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి చందా రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ పాల్గొన్నారు. వివరాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి వివరించారు. ప్రధానోపాధ్యాయులుగా కోకట్ల మనస్వి, విద్యా శాఖ మంత్రిగా బితోజు అక్షయ, ఎమ్మెల్యేగా బల్ల ధనుష్, కలెక్టరుగా కోకట్ల అక్షయ, జిల్లా విద్యాశాఖ అధికారిగా కలకుంట్ల సహస్ర, డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గా కటకం నైషిత మండల విద్యాశాఖ అధికారిగా వెంగళదాస్ మహేంద్ర ప్రసాద్, డాక్టర్లుగా సాయి ప్రణతి, అక్షర, సర్పంచిగా శివ సాయి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ గా శెట్టి నవ్య శ్రీ, ఉపాధ్యాయులుగా చాగంటి శరణ్య, వడ్లకొండ భవ్య శ్రీ, భోగ వేదశ్రీ, వనం స్రవంతి, బిందు శ్రీ, రచ్చ భవ్య శ్రీ, సాయి తేజ, హేమేశ్వర్, ప్రణవి, సాత్విక, హర్షిత, వేదశ్రీ, నందిని, భావన, సారిక, దీక్షిత, వైష్ణవి, నవదీర్ సింహ, పీఈటీలుగా ఆదిత్య, సాకేత్, ఆఫీస్ సబార్డినేట్ గా మిరియాల అర్జున్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సోమ సత్తిరెడ్డి , అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ కలకుంట్ల కవిత, పాఠశాల ఉపాధ్యాయులు ఎలగందుల వెంకటేష్, జూకంటి కరుణాకర్, చింతకింది శ్రీనివాస్, కీర్తి సరిత, ఇండ్ల రామచందర్, అంగన్వాడీ టీచర్లు రజిత, సుజాత పాల్గొన్నారు.



అంజయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పట్టణ మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి ఎలుగల అంజయ్య జన్మదిన వేడుకలు, సంఘ సభ్యులు బుధవారం కేక్‌కట్ చేసి నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలగల శివ, ఎలగల గణేష్, లక్కాకుల మహేష్, జూల శ్రీకాంత్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

4

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

గురువారం | మార్చి 06, 2025 | www.navatelangana.com

ప్రజాసమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట.లో భాగంగా బుధవారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని 12 వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆ పార్టీ పట్టణ నాయకులు తుమ్మల పద్మ , కుంభం కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో డ్రైయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఇందులోని మురుగంతా దుర్గంధం వెదజల్లుతూ దోమల బెడద తీవ్రంగా ఉందని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు దండంపల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, భూతం అరుణ కుమారి, సర్దార్, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఉద్యమకారులకు సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలి

రామన్నపేట: తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకు ఉద్యమించిన ఉద్యమకారుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ ఎస్‌కె.చాంద్, మండల అధ్యక్షులు నోముల శంకర్ ప్రభుత్వాన్ని కోరారు.బుధవారం మండలకేంద్రంలో ఉద్యమకారులసంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 6న నిర్వహించబోయే అసెంబ్లీ సమావేశాలలో ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమబోర్డు ఏర్పాటు కోసం తీర్మానం చేయాలన్నారు.ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడారు.అనంతరం మండలంలో తెలంగాణ సాధన కోసం అమరులైన వారి స్మారకార్థం మండల కేంద్రంలో స్తూపం నిర్మించేందుకు తీర్మానించారు.ఈ కార్యక్రమంలో ఉద్యమ నాయకులు రెబ్బాసు రాములు, డాక్టర్ నకిరేకంటి అశోక్‌కుమార్, కందాల శివశంకర్, బేడిదలింగం, రవి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులందరికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నిడమనూరు

మండలంలోని ముకుందాపురం గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ప్రజా పోరులో భాగంగా ముకుందాపురం గ్రామంలో గతంలో ప్రభుత్వం పంచిన ఇండ్ల స్థలాలను పరిశీలించి లబ్ధిదారులతో ఆయన మాట్లాడారు. సర్వే నెంబర్ 840లో సుమారు 37 మందికి 75 గజాల చొప్పున 2023 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే హడావుడిగా ఇండ్ల స్థలాల కోసం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసి లేఅవుట్ చేయకుండా, హద్దులను లబ్ధిదారులకు చూపించకుండా, హద్దురాలను పెట్టి లబ్ధిదారులకు ప్లాట్లను అప్పగించకుండా కేవలం పట్టా కాగితాలు పంచి చేతులు దులుపుకున్నారని తెలిపారు. ఇండ్లు లేక,ఇండ్ల స్థలాలు లేక పేదలు గుడిసెలలో,కిరాయి ఇళ్లలో, ఒకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని ఆయన అన్నారు. పేదల ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన ఇదే స్థలంలో గత ప్రభుత్వంలో ఉన్న ఎమ్మెల్యే ఒకపక్క లబ్ధిదారులకు ఇండస్థల కోసం పట్టాలిచ్చారు, మరోపక్క మైనార్టీ సోదరులు శ్మశాన వాటిక కోసం గాతులు కొట్టారని, పేదల ఇండ్ల స్థలాల కోసం కేటాయించిన స్థలాన్ని పేదలకు ఇవ్వాలని కోరారు. ఎన్నికల కోసం ఓట్ల కోసం ప్రజలను మోసం చేసి నేడు పట్టించుకోవడంలేదని వెంటనే పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులందరికీ లేఅవుట్లు చేసే ప్లాట్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇదే సమస్య అనేక గ్రామాలలో ఈ విధంగానే గతంలో జరిగిందని సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి ప్రజా సమస్యల పరిష్కారానికి తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను, మండల కార్యదర్శి కందుకూరి కోటేష్, సియర్ నాయకులు కత్తిలింగారెడ్డి, మండల కమిటీ సభ్యులు కోమండ్ల గురువయ్య, నల్లబోతు సోమయ్య, మలికంటి చంద్రశేఖర్, ఫాలోజు సుదర్శన్, కుంచెం శేఖర్, రామరాజు యశోద, ఇళ్ల స్థలాల లబ్ధిదారులు ఉడుగుల సత్యవతి, షేక్ వలి, రంజాన్, వంగాల కృష్ణవేణి, రామ్ శోభారాణి, అలివేలు, రేణుక, కోటయ్య, మోబినా, మల్లికార్జున్ పాల్గొన్నారు.



ప్రశాంతవాతావరణంలో రంజాన్ పండుగను జరుపుకుందాం

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

శాంతియుత వాతావరణం లో, ప్రశాంతంగా, సోదర భావంతో రంజాన్ పండుగను జరుపుకుందామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకునేందుకు అన్ని వర్గాల వారు సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా రంజాన్ సందర్భంగా పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్తు వంటి మౌలిక సదుపాయాలకు ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. నల్గొండ పట్టణంతో పాటు, ముఖ్యమైన పట్టణాలలో మసీదులు, ప్రార్థన స్థలాలు, రహదారులపై పరిశుభ్రత లోపించకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. విలీన గ్రామాలలో పారిశుధ్యాన్ని జిల్లా పంచాయతీ అధికారి పర్యవేక్షించాలని చెప్పారు. రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే తిను బండారాల షాపులు షాపుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నెంబర్ 18004251442 నంబర్ కు కాల్ చేసి తెలియజేయవచ్చనితెలిపారు.

ఎస్పీ శరత్ చంద్రపవార్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసాన్ని దృష్టిలో ఉంచుకొని సున్నిత ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరుగుతుందని, గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా రాత్రి సమయంలో షాపుల నిర్వహణ సమయంలో ఎలాంటి మార్పు ఉండదని, పోలీస్ తరపున ఇందుకు సహకారం ఇస్తామన్నారు. దనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, ఇన్చార్జి డిఆర్ అశోక్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. శాంతి కమిటీ సభ్యులు గోలిమదుసూధన్ రెడ్డి, కాజా గౌస్ మొహిద్దిన్, సలీం, రఫీక్, షౌరయ్య తదితరులు మాట్లాడుతూ తాగునీరు, విద్యుత్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, శాంతిభద్రతల విషయంలో జిల్లా అంతా పెట్రోలింగ్ నిర్వహించాలని,రంజాన్ పండుగ జరిగే మార్చి 31 న ఎక్కువ మొత్తంలో సమూహాలు వెళ్లే అవకాశం ఉన్నందున పెట్రోలింగ్ పెంచాలని కోరారు .ఏవైనా సమస్యలను తెలియజేసేందుకు ఒక కంప్లైంట్ సెల్ ఏర్పాటు చేయాలని, ఎల్పిజి గ్యాస్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ఫుట్ పాత్ పై వ్యాపారం చేసుకునే వారికి సమయాన్ని పెంచాలని,తదితర సమస్యలను వారికి దృష్టికి తీసుకొచ్చారు. మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి తదితరులు మాట్లాడుతూ శానిటేషన్, తాగునీరు, విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని, రంజాన్ సందర్భంగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రమణారెడ్డి ,శ్రీదేవి, జిల్లా అధికారులు, శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నీట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ సంస్థల్లోనే పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు గుర్తించాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి



మే 4న నిర్వహించనున్న నీట్ ప్రవేశ పరీక్షకు ప్రభుత్వ సంస్థల్లోనే పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారుల ఆదేశించారు. ఇందుకుగాను నల్గొండ పట్టణంలో ఆయా ప్రభుత్వ ఆ కళాశాలలు, పాఠశాలలను పరిశీలించాల్సిందిగా ఆమె ఆదేశించారు. నీట్ ప్రవేశ పరీక్ష కేంద్రాల ఏర్పాటు విషయమై బుధవారం ఆమె తన చాంబర్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ,సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. జిల్లా నుండి సుమారు 2800 వరకు అభ్యర్థులు నీట్ పరీక్షలు రాసే అవకాశం ఉందని ఇందుకు అవసరమయ్యే పరీక్ష కేంద్రాలను గుర్తించి ఆ కేంద్రాలలో అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చూడాల్సిందిగా జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా ఇన్చార్జి రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, నీట్ ప్రవేశ పరీక్ష నోడల్ అధికారి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి దస్రు నాయక్, డీఈఓ బిక్షపతి, డీఎస్పీ రమేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్, ఎస్పీ, డీఐఈఓ
- 525 మంది విద్యార్థులు గైర్హాజరు

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా 32 పరీక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంకు సంబంధించి 8779 మందికి గాను 8254 మంది హాజరు అయ్యారు. 525 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ప్రధానంగా జిల్లాలో పరీక్షలు ప్రారంభం నుండి ఒక్క నిమిషం ఎత్తివేసి ఐదు నిమిషాలు అలస్యమైన నిబంధనను అమల్లోకి తేవడంతో విద్యార్థులు ఉరుకులు పరుగుల మీద ఉదయాన్నే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. ఐదు నిమిషాలు ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించారు. సీసీ కెమెరాల నిఘాలో విద్యార్థులు పరీక్షలు రాశారు. అదేవిధంగా జిల్లాలోని సెంటర్లలో ఎక్కడ కూడా అధికారులు డిబార్లు, మాల్ ప్రాక్టీసులు జరగలేదు. తొలి రోజున జరిగిన పరీక్ష కేంద్రాలలో అదనపు కలెక్టర్ రాంబాబు, ఎస్పి సన్ ప్రీత్ సింగ్, డి ఐ ఈ ఓ భాను నాయక్ లు జిల్లా కేంద్రంలోని వివిధ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ మాత్రం పట్టణంలోని తాళ్లగడ్డ టిజిఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ జూనియర్ కాలేజీ, ప్రభుత్వ జూనియర్ కాలేజీ, ప్రతిభ జూనియర్ కాలేజీ, నారాయణ జూనియర్ కాలేజీ పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో జిల్లావ్యాప్తంగా 32 కేంద్రాలలో చీఫ్ సూపరింటెంట్‌లు అదేవిధంగా డివోలు ప్రతి 20 మందికి ఒక ఇన్విజిలేటర్ చొప్పున విధులు నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సంఘటనలు జరగకుండా 144 సెక్షన్ విధించారు. జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్లో స్ట్రాంగ్ రూమ్ నుంచి 13 సెంటర్లకు సంబంధించిన చీఫ్ సూపరింటెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు పేపర్ కస్టోడియన్లు నుంచి ప్రశ్నాపత్రాలు పరీక్ష కేంద్రాలకు క్లోజ్డ్ వెహికిల్ ద్వారా తరలించారు. డిఐఈఓ భాను నాయక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమును సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా చూడాలని సిఎస్, డివోలను ఆదేశించారు. ఏలాంటి పొరపాటు జరిగిన తీవ్రమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఇసి సభ్యులు కృష్ణయ్య, లక్ష్మయ్య, 13 పరీక్షా కేంద్రాల సిఎస్లు, డివోలు, కస్టోడియన్లు నిరంజన్ రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'ఉచిత కంటి వైద్య శిబిరం అభినందనీయం'

నవతెలంగాణ-కోదాడటౌన్

పేదలకు ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీ లెఫ్ట్ కెనాల్ చైర్మన్, పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండు రంగారావులు అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో పబ్లిక్ ఆవరణలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అందత్వ నివారణ సంస్థ, కోదాడ పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. పేదలకు ఉచితంగా కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఈ సందర్భంగా వారు అభినందించారు. దృష్టిలోపం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 200 మందికి ఉచితంగా పరీక్షలు,స్కానింగ్ నిర్వహించి మందులు, కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఆపరేషన్లు అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పట్టాభిరెడ్డి, కార్యదర్శి బొల్లు రాంబాబు, మాజీ అధ్యక్షులు మేకల వెంకట్రావు, వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, శేఖర్,నాగేశ్వరరావు, కారుమంచి సత్యనారాయణ, రాబిన్, హరిబాబు, విద్యాసాగర్ రావు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంచి జర్నలిస్టు మిత్రున్ని కోల్పోయా

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు జర్నలిస్టు రఘు మృతి బాధాకరమని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధవారం రఘు దశదినకర్మలో భాగంగా పట్టణంలోనీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, రఘు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రఘు పిల్లలు ఇద్దరిని దగ్గరకు తీసుకుని ఆప్యాయంగా పలకరించి అధైర్య పడవద్దు అని ఓదార్చారు. జర్నలిస్టుగా రఘు సుపరిచితులని తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై నిత్యం మాట్లాడే వారిని గుర్తు చేశారు. జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో అనేక పనులు చేయించేవాడని పేర్కొన్నారు. పట్టణంలో, నియోజకవర్గ వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల చేత ప్రశంసలు అందుకున్నారని అన్నారు. వారి కుటుంబానికి అని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఏఐతో భయం వద్దు.. సద్వినియోగం చేసుకుంటే మేలు

- స్లేట్ ది స్కూల్ ఫౌండర్ వాసిరెడ్డి అమర్‌నాథ్

నవతెలంగాణ-కోదాడటౌన్

విద్యార్థులు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని స్లేట్ ది స్కూల్ ఫౌండర్ వాసిరెడ్డి అమర్ నాథ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో అమృత రామానుజరావు ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఛాలెంజ్ అనే అంశంపై ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి శేష ప్రసాద్ అధ్యక్షతన కళాశాల విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. సెమినార్ ను ఉద్దేశించి వాసిరెడ్డి అమర్ నాథ్ మాట్లాడుతూ ఏ రంగంలో చూసినా ఏఐ హవా నడుస్తుందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో భయం అవసరం లేదన్నారు. కాలంతోపాటు టెక్నాలజీలో అనేక మార్పులు వస్తున్నాయని రానున్న రోజుల్లో ఏఐ లక్షల ఉద్యోగాలు సృష్టిస్తుందని సాంకేతికత పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి భవిష్యత్తులో ఎలాంటి డోకా ఉండదన్నారు. సాంకేతిక విద్యలో నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు నాంది పలకాలని సూచించారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెట్టుకోవాలన్నారు. ఈ సెమినార్ లో కళాశాల డైరెక్టర్ నాగార్జున, ప్రిన్సిపల్ గాంధీ, కోమరగిరి రంగారావు, ట్రస్ట్ సభ్యులు కొండపల్లి శారద ప్రసాద్, కొండపల్లి శ్రీ వాత్సవ్, కొండపల్లి శ్రీకర్, న్యాయవాది అక్కిరాజు యశ్వంత్, కళాశాల అధ్యాపకులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నకిరేకల్

త్వరలో పబ్లిక్ పరీక్షలు రాసే పదవ తరగతి విద్యార్థులకు బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ విద్యార్థులు భయాందోళనకు గురి కాకుండా పరీక్షలను రాయాలన్నారు. అనంతరం ఉద్దీపన ఎడ్యుకేషన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలోని పీఈటికీ వేదన అందజేశారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, ఎంఈఓ మేక నాగయ్య, పాఠశాల హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

అభ్యంతరాలు లేని ప్లాట్లకు.. ఎల్ఆర్ఎస్ చేయించుకుంటే 25 శాతం రాయితీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ పట్టణంలో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్నవారు కాక ఎలాంటి అభ్యంతరాలు లేని ప్లాట్లను ఎల్ఆర్ఎస్ చేయించుకుంటే 25 శాతం రాయితీ ఉంటుందని మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ బుధవారం విలేఖరులకు తెలిపారు. మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్ కోసం 14,000 దరఖాస్తులు వాటిని పరిశీలించిన అనంతరం వాటిలో నిషేధిత ప్రాంతం(ప్రోహిబిటెడ్ ఏరియా), గ్రీన్ జోన్లో లేని 1, 861దరఖాస్తులు ఎల్ఆర్ఎస్ కు అర్హత ఉన్నవి ఉన్నాయని ఆయన అన్నారు. వాటితో పాటు నిషేధిత ప్రాంతంలో లేకుండా, గ్రీన్ జోన్లో లేకుండా ఉన్న వాటికి 25 శాతం రాయితీ ఇస్తూ ఆమోదం ఇస్తామని ఆయన తెలిపారు. డాక్యుమెంట్స్ అన్ని సక్రమంగా ఉంటే వెంటనే ఎల్ఆర్ఎస్ ను క్లియర్ చేస్తామని ఆయన తెలిపారు. 25 శాతం రాయితి సద్వినియోగం చేసుకోవాలని కోరుతు ఆటోలలో ప్రచారం చేస్తున్నామని, ప్రధాన కుడలుల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మంగళవారం, గురువారం, ఆదివారం పన్నుల సమస్యలు పరిష్కరించేందుకు ఆయా రోజుల్లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు రెవిన్యూ మేళా నిర్వహిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చేనేత సహకార సంఘం పర్సనల్ ఇన్‌చార్జిగా లక్ష్మీ నర్సయ్య

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ చేనేత పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జిగా చిలుకూరి లక్ష్మీనర్సయ్య బుధవారం స్థానిక సహకార సంఘం భవనంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ చౌగొని రజిత శ్రీనివాస్ గౌడ్ బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనర్సయ్యకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మూడు దుడ్ల కృష్ణమూర్తి, మాజీ అధ్యక్షులు గుర్రం అంతయ్య, దుస్స సత్యనారాయణ, కమిటీ సభ్యులు గంజి ఎల్లయ్య, జల్ల లక్ష్మీనారాయణ, దేవులపల్లి వెంకటేశ్వర్లు, కొంపల్లి పద్మ, కోట కమలమ్మ, చిలుకూరి సుధాకర్, గోలి పద్మ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ఈనెల 10, 11, 12 తేదీల్లో వేములవాడ మంజునాథ ఫంక్షన్ హాల్ లో జరిగే దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వలపట్ల వెంకన్న పిలుపునిచ్చారు. సమావేశాల కరపత్రాలను బుధవారం స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు అందుగుల సైదులు, కొండేటి విజయ్, సుందర్, సుధాకర్ పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలి

- కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలను కలెక్టరేట్ ఆవరణలో ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలతో పాటు క్రీడలలో కూడా పాల్గొనాలన్నారు.జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ క్రీడల వల్ల పని ఒత్తిడి తగ్గించుకోవచ్చన్నారు.క్రీడలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ గంగాధర్ (లోకల్‌బాడీ) మాట్లాడుతూ మహిళలు ఉద్యోగబాధ్యతలతో పాటు మానసికోల్లాసం ఉంటుందన్నారు.మార్చి 5వతేదీ నుండి ఏడో తేదీ వరకు క్రీడలను కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో టెన్నికాయిట్, షటిల్,చెస్, క్యారమ్స్, స్కిప్పింగ్, లెమన్‌అండ్ స్పూన్, స్పీడ్‌వాక్, రన్నింగ్, మ్యూజికల్‌బాల్, గ్లాస్ పిరమిడ్, సింగింగ్, మ్యూజికల్‌చైర్ మొదలగు క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. ఆసక్తి గలవారు యువజన క్రీడల శాఖ అధికారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి, యదాద్రి లక్ష్మి నర్సింహా స్వామి దేవాదాయశాఖ ఈఓ భాస్కర్‌రావు, స్టేట్ ట్రెజరీ ,జేఏసీ చైర్మెన్ ఉపేందర్‌రెడ్డి, స్టేట్ గేజిటెడ్ అఫీసర్స్ అసోసెషన్ ప్రెసిడెంట్ జగన్, ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ దశరథరెడ్డి, వివిధ పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్, అన్ని రకాల ప్రభుత్వ శాఖలకు సంబంధించిన మహిళలు 500 మంది పాల్గొన్నారు.





నకిరేకల్ పట్టణ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 5, 8, 9 వార్డులలో రూ. 60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించే సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వార్డులలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ గౌడ్, మునిసిపల్ కమిషనర్ బాలయ్య, పిఏసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీసీరోడ్డుకు ఇరువైపులా మట్టి పోయించిన అధికారులు

- కలెక్టర్‌కు, అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

నవతెలంగాణ-రామన్నపేట

ఇటీవల జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఇస్కిల్ల గ్రామంలో పర్యటించిన సందర్భంలో సీసీరోడ్డుకు ఇరువైపులా మట్టి పోయలేదని, దాంతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు విన్నవించడంతో కలెక్టర్ హను మంతరావు పీఆర్ ఏఈకి వెంటనే మట్టి పోసి ఇబ్బందులను తొలగించాలని ఆదేశించడంతో మంగళవారం, బుధవారం అధికారులు సీసీరోడ్డుకు ఇరువైపులా మట్టి పోయించి గ్రామస్థుల ఇబ్బందులను తొలగించారు.దీంతో గ్రామస్తులు కలెక్టర్‌కు, అధికారులకు, కాంట్రాక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



ఎండిపోయిన వరిపంటకు ఎకరానికి రూ.25 వేలివ్వాలి

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



మార్చ్ 5 నుండి మార్చి 30 వరకు ప్రజాసమస్యలపై పోరుయాత్రలో భాగంగా బుధవారం హనుమపురం గ్రామంలో గ్రామ సమస్యలపై పోరుబాట కార్యక్రమాన్ని సీపీఐ(ఎం) మండలకమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించి, ఎండిపోయిన వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ మాట్లాడుతూ గ్రామ పరిధిలోని చెరువు ఎండిపోవడంతో, గ్రౌండ్‌వాటర్ పూర్తిగా తగ్గడంతో వరిపొలాలు ఎండిపోతున్నాయన్నారు.గతంలో నాట్లు వేసే సీజన్‌లో కొండపోచమ్మ ద్వారా నెల రోజుల్లో నీళ్లు తీసుకొస్తామని రైతాంగానికి స్థానిక ఎమ్మెల్యే హామీ ఇవ్వడంతో రైతాంగం వందలఎకరాల్లో వరిసాగు చేశారన్నారు. నాట్లు వేసి ఇప్పటికే మూడు నెలలు గడుస్తున్నా చెరువులోకి నీళ్లు తీసుకురాకపోవడంతో పంటంటా ఎండిపోతుందన్నారు.ప్రక్కనే ఉన్న బస్వాపురం రిజర్వాయర్‌లోని నీళ్లను ఆలేరు ప్రాంతానికి తరలించడంతో ప్రాజెక్టులో నీళ్లు తగ్గి ప్రాజెక్టు చుట్టూ ఉన్న గ్రామాల రైతుల గ్రౌండ్‌వాటర్ తగ్గి బోర్లు ఎండిపోతున్నాయన్నారు.ఇప్పటివరకు హనుమపురంలో 60 ఎకరాల్లో వరి పంట ఎండిపోయిందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే, జిల్లా యంత్రాంగం కొండపోచమ్మ ద్వారా చెరువులను నింపాలని, బస్వాపురం రిజర్వాయర్‌లోకి నీళ్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య,శాఖ కార్యదర్శి మోట ఎల్లయ్య, రైతులు ఎర్రబోయిన రమేశ్, రంగనారాయణ, ఎర్రబోయిన నర్సింహ, ఎర్రబోయిన ఐలయ్య, ఎర్రబోయిన అంజయ్య,బల్డా మల్లయ్య పాల్గొన్నారు.

పేర్ల బాలుకు పీ హెచ్‌డీ డాక్టరేట్



నవతెలంగాణ-హాలియా

ఉస్మానియా యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ విభాగంలో పేర్ల బాలుకు పీహెచ్‌డీ డాక్టరేట్ ప్రకటించినట్లు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రకటించారు, ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ హెచ్‌ఓడి, ఐసిఎస్ఎస్ఆర్-ఎస్ ఆర్ సి డైరెక్టర్ ప్రొఫెసర్ బి. సుధాకర్ రెడ్డి పర్యవేక్షణలో, ప్రొఫెసర్ కె.అంజిరెడ్డి సూచనలతో ఫైనాన్స్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ స్టేట్ "ఏ కేస్ స్టడీ ఆఫ్ రియంబర్స్ మెంట్ ఆఫ్ ట్యూషన్ ఫీజు ఆఫ్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ "అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్డి డాక్టరేట్ అందుకున్నారు నల్గొండ జిల్లా అనుముల మండలం కుపాస్ పల్లి గ్రామం నుండి డాక్టర్ రేట్ పొందిన మొట్ట మొదటి విద్యార్థి అయినందుకు వారి కుటుంబ సభ్యులు మరియు గ్రామ ప్రజలు,సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు వారి యొక్క పరిశోధన సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రపంచ అందాల పోటీలను వ్యతిరేకించండి

పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

హైదరాబాద్‌లో ఈ నెల 8న నిర్వహించనున్న ప్రపంచ అందాల పోటీలను వ్యతిరేకించాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కంచర్ల నర్సక్క అన్నారు. మండలంలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కొరివి మంగమ్మ అధ్యక్షతన సభ బుధవారం నిర్వహించారు. ఈ సభకు పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి చర్ల నర్సక్క ముఖ్య అతిథి హాజరై మాట్లాడారు. మహిళల మధ్య విద్వేషపూరిత మార్కెట్ మాయజాలాల అందాల పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. మహిళలంతా ఐక్యంగా ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న సభలు సమావేశాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల వెంకట్ నర్సమ్మ, మల్లమ్మ ,అఖిల, సునీత, శృతి ,మంగమ్మ ,నాగమ్మ రమణ ,వెంకటమ్మ ,లక్ష్మి ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పశువులకు మేతగా.. పంట పొలాలు

- రైతులకు మళ్లీ మొదలైన నీటి కష్టాలు
- పటించుకోని అధికారులు
- రైతాంగాన్ని ఆదుకోవాలి: వ్యకాస జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు

నవతెలంగాణ-ఆత్మకూర్(ఎస్)

గతంలో వలసబాట పట్టిన ప్రజలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పంటల బాట పట్టారు. ఏటా రెండు పంటలు పండించి ఆర్థికంగా కొంత నిలదొక్కుకున్నామని ఆశించిన అన్నదాతకు ఈ యాసంగి సాగు ఆవేదనే మిగిలింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కాల్వల నీళ్ల బంద్ అయ్యి, వేసుకున్న పంటలన్నీ ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్వల్లో నీళ్ల రాక రైతులు అరిగోసపడుతున్నామని అంటున్నారు. పొలం తడి పెట్టేందుకు నానా తంటాలు పడుతున్నామని, కండ్ల ముందే ఎండిన పంటను చూడలేక కన్నీళ్లు పెడుతూ తల్లడిల్లిపోతున్నారు. పొట్ట దశలోకి వచ్చిన పచ్చని పంటలను పశువుల మేతకు వదిలేస్తున్నారు.

మళ్లీ మొదలైన కష్టాలు..

ఎప్పటిలాగే కాల్వ నీళ్ల వస్తాయని ఆశపడ్డ రైతులు వరి వరి సాగు చేశారు.ఇప్పటికే భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్లు ఆగి ఆగి పోస్తున్నాయి. నీళ్ల సరిపోక వరి పంటలు ఎండిపోతున్నాయని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. లక్షల రూపాయల పంటలు పండించినోళ్లమే తినడానికే మళ్లీ కొనుక్కొనే



పరిస్థితి వచ్చిందని, బతుకుదెరువు కోసం పట్టణాల బాట పట్టవలసి వస్తుందేమోనని ఆందోళన చెందుతున్నారు.

ఎండిన పంటలకు నష్టపరిహారం అందేనా ?

పొట్టదశలో పొలం ఎండిపోయింది:

చామకూరి మధు- రైతు, మక్తా కొత్తగూడెం



అప్పు తెచ్చి వరి నాటు యాసంగిలో వేసాము. పొట్ట దశలోకి రాగానే నీళ్ల రాకపోవడంతో పంట మొత్తం ఎండిపోయింది. దీంతో నాకు తీవ్ర నష్టం జరిగింది. ప్రభుత్వం ఎండిపోయిన పొలానికి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నాను.

రైతాంగాన్ని ఆదుకోవాలి: వ్యకాస జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు



కాల్వ ద్వారా నీళ్ల విడుదల చేయకుండా ముందే నిలుపుదల చేయడంతో వేసుకున్న పంటలన్నీ ఎక్కడికక్కడ ఎండిపోతున్నాయి. ఎండిపోతున్న పంట చేలను చూస్తే.. ఎవరికైనా గుండె తరు క్కుపోతుంది. 11 సంవత్సరాలుగా పంటలు పండించిన రైతులు ప్రస్తుతం కన్నీరు మున్నీరవుతున్నారు. పెట్టుబడిలేక అప్పుల పాలవుతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి. ఎస్సారెస్పీ ద్వారా నీటిని విడుదల చేయాలి. వెంటనే ప్రభుత్వం కరువు మండలాలను ప్రకటించాలి. కరువు సహాయక చర్యలు చేపట్టి రైతు, కూలీలను ఆదుకోవాలి. ఎండిపోయిన వరి పంటకు ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఈ యాసంగి వరి పంట సాగులో వరి పంటకు నీళ్ల లేక పొలాలు ఎండుతున్నాయి. కానీ అధికారులు రైతుల కన్నీళ్లను పట్టించుకునే నాథుడే లేడని మండల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఎండిపోయిన పంటలకైనా సర్వే నెంబర్ ఆధారంగా సర్వే చేసి నష్టపరిహార మైన ఇప్పించాలని కోరుతున్నారు.

కలెక్టర్ విస్తృత పర్యటన

నవతెలంగాణ-మద్దిరాల

కలెక్టర్ తేజస్ నందాలాల్ పవార్ బుధవారం మండలంలో విస్తృతంగా పర్యటించారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల పరీక్షా సన్నద్ధతపై విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మండల కేంద్రంలోని రైతుమిత్ర ఆగ్రోస్ ఫెర్టిలైజర్ షాపులో అధిక ధరలకు యూరియా అమ్ముతున్న విషయాన్ని గుర్తించి సదరు షాపును సీజ్ చెయ్యాలని మండల వ్యవసాయ అధికారి అనీషా రూహినీ ఆదేశించారు. ఎరువులు మందుల షాపులలో అధిక ధరలకు ఎమ్మినట్లైతే కేసులు నమోదు చేసి దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణ జాప్యం పై అదికారులను నిలదీశారు. మోడల్ ఇల్లు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చెయ్యాలని ఆదిశించారు. కుక్కడం గ్రామంలో రైతు ఉపాది హామీ నిధుల గుండా మంజూరు అయిన నాటు కోళ్ళ పెంపకానికి రైతు ఆరునూర్ల వీరసోమయ్య, నిర్మిస్తున్న కోళ్ళ షెడ్డును పరిశీలించి ప్రభుత్వం నుండి రావలసిన సబ్సిడీని వెంటనే



అందేవిధంగా చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి సత్యనారాయణ రెడ్డి ని ఆదేశించారు. ముకుందాపురం గ్రామానికి చెందిన రైతు ఇరుగు దిండ్ల సుజాత, మల్లమ్మకు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరు అయిన మామిడి తోటను పరిశీలించి రైతులను అభినందించారు.వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా మామిడి మొక్కల పెంపకానికి ప్రభుత్వ సబ్సిడీ ద్వారా వచ్చే డ్రిప్ ను వెంటనే మంజూరు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆయన వెంట తహశీల్దార్ అమీన్ సింగ్,మండల ప్రత్యేక అధికారి నాగయ్య, ఏపీఓ వెంకన్న, అశోక్ తదితరులు ఉన్నారు.

పంటలకు మద్దతు ధర కల్పించాలి

- సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు రైతుల నిరసన

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించి, ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేయం) జిల్లా కన్వీనర్‌లు మల్లు నాగార్జున రెడ్డి, మండారి డేవిడ్ కుమార్, షేక్ నజీర్, నల్లడ మాధవరెడ్డి, నారా బోయిన వెంకట యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ముందు రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం పాత రుణాలను రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సన్నాలకు రూ.500 బోనస్ పూర్తిస్థాయిలో ఇవ్వాలన్నారు. ఎస్సారెస్పీ ద్వారా సాగునీరు అందించి నూతనకల్, మద్దిరాల, ఆత్మకూరు, చివ్వెంల, మోతే, పెన్ పహాడ్, మునగాల, నడిగూడెం మండలాల రైతాంగాన్ని కాపాడాలని కోరారు. రెవిన్యూ అధికారులు గ్రామాలలో తిరిగి ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. సూర్యాపేట జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ



డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డికి సమర్పించారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) జిల్లా కన్వీనర్లు వరికుప్పల వెంకన్న, బొడ్డు శంకర్, దండ వెంకటరెడ్డి, మట్టిపల్లి సైదులు, ములకలపల్లి రాములు,పోటు లక్ష్మయ్య,పల్లె వెంకటరెడ్డి, కరీం, కందాల శంకర్ రెడ్డి, మేకల కనకారావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, షేక్ సైదా, కొప్పుల రజిత, బెల్లంకొండ సత్యనారాయణ నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, మందడి రామ్ రెడ్డి, వి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వట్టపు సైదులు, ఉదయగిరి, పోలె బోయిన కిరణ్, వల్లపు దాసు సాయికుమార్,మైబెల్లి, పోసనబోయిన హుస్సేన్, బండి రవి, బత్తుల జనార్ధన్, గుండు నగేష్, బో ల్లె వెంకన్న, యానాల సోమయ్య, ఏనుగుల వీరాంజనేయులు, ఉమేష్, ఆసిఫ్, మేరెడ్డి కృష్ణారెడ్డి, సుందరి వీర రాఘవులు,బొడ్డు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీ నుండి శేషమ్మగూడెం లింక్ రోడ్డు బీటీ రోడ్ వేయాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-క్లాక్‌టవర్



నలగొండ పట్టణంలో మూడవ వార్డు శేషమ్మ గూడెం వార్డు కార్యాలయానికి వెళ్లడానికి ఎస్టి కాలనీ నుండి లింక్ రోడ్డు మరమ్మతులు చేపట్టి బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. బుధవారం ప్రజా సమస్యలపై ప్రజా పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఎస్టీ కాలనీ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు. ఎస్టీ కాలనీ పట్టణంలోని మూడో వార్డు పరిధిలో ఉంటుందని వార్డు కార్యాలయం శేషమ్మ గూడెంలో ఉందని అన్నారు. వార్డు కార్యాలయంకు వెళ్లడానికి సరైన రోడ్డు లేక రామారం, తానేదార్ పల్లి మీదుగా ఐదు కిలోమీటర్లు తిరిగి వెళ్ళవలసి వస్తుందని అన్నారు. ప్రస్తుతం గుంతలమయమై కంపచెట్లతో నిండి ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేపట్టి బీటీ రోడ్డు నిర్మాణం చేయాలని అన్నారు. మున్సిపాలిటీలో విలీనం అయిన తర్వాత ఉపాధి హామీ పని కోల్పోయి ప్రజలకు పనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని పట్టణాల్లో భూమిలేని పేదలకు వర్తింపజేసి సంవత్సరానికి 12,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, 3వ వార్డు సీపీఎం శాఖ కార్యదర్శి రుద్రాక్ష రామచంద్రయ్య, శాఖ సభ్యులు నకిరేకంటి జానయ్య, రాములు, శ్రీను, కనకయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) పోరుబాట

నవతెలంగాణ-కేతపల్లి

పదవిలో ఉన్నా లేకున్నా సీపీఐ(ఎం) ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ప్రజల మధ్యన ఉంటూ పోరాటాలు ఉద్యమాలు నిర్వహిస్తూ ఉంటుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య అన్నారు. బుధవారం కేతపల్లి మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య మాట్లాడుతూ సర్వేలో ఎంతోమంది ఇంటి జాగా లేనటువంటి పేదలు ఇల్లు లేనటువంటి కుటుంబాలు, రేషన్ కార్డు లేనటువంటి కుటుంబాలు, వందలాది మంది ఉన్నారు అనే విషయం స్పష్టంగా తెలుస్తుంది అని అన్నారు. సుమారు పది సంవత్సరాల కాలంగా ఇండ్లు లేక ఇళ్ల స్థలాలు లేక రేషన్ కార్డులు పెన్షన్లు లేక ఎంతో మంది పేద ప్రజలు ప్రభుత్వంపై ఆశలు పెట్టుకొని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు అని అన్నారు. ఒకే చిన్న ఇంటిలో రెండు కుటుంబాలు బతుకుతున్నటువంటి పరిస్థితి ఉంది రైతు రుణమాఫీ రాక కూలీలకు ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రాక ఎంతోమంది పేద ప్రజలు తమ ఆవేదనను సీపీఐ(ఎం) నాయకుల ముందు వెలుబుచ్చారు అని అన్నారు . ఈ సమస్యల పరిష్కరించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పైగా అయినా కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు పరచలేదు పరిష్కారం చూపక పోగా రకరకాల కారణాలతో వాయిదా వేస్తూ పోతా ఉన్నది అందుకే సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమం చేపట్టింది అని చెప్పారు.దీని జయప్రదం కోసం గ్రామ గ్రామాన ప్రజలందరూ మద్దతు తెలపాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు చౌగోని నాగయ్య వంగూరి వెంకన్న వీరబోయిన చౌడయ్య జటంగి భిక్షం సాయమ్మ లింగమ్మ వెంకన్న పాల్గొన్నారు.

పాల రైతులకు బకాయి పడ్డ బిల్లులను వెంటనే చెల్లించాలి

- రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్

ప్రభుత్వ రంగ సంస్థలైన మదర్‌డెయిరీ, విజయ డెయిరీలు పాల రైతులకు బకాయి పడ్డ 85 కోట్ల రూపాయల బిల్లులను వెంటనే పాల రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి యాజమాన్యాలను డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలోని పాల రైతులతో కలిసి ఈనెల 11న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. వ్యవసాయం తర్వాత రైతులకు పాడి పరిశ్రమ పెద్ద వనరుగా ఉన్నదని అట్లాంటి ఉపాధినిస్తున్న పాడి పరిశ్రమను పాలక ప్రభుత్వాలు క్రమానుగుణంగా నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. కేంద్ర,రాష్ట్ర



ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల ప్రభుత్వ సంస్థలైన విజయడెయిరీ, మదర్‌డెయిరీలు నష్టాల్లో కూరుకుపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పాల రైతులు బింగి అచ్చాలు, పిట్టలకుమార్, రాజు ,సురేష్, పల్లేటి జగన్, సందెల సత్తయ్య పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం పెంపొందింపు

నవతెలంగా-మోత్కూర్

క్రీడలతో వయస్సు తార తమ్యం లేకుండా, వృత్తి రీత్యా హోదాల భేదం లేకుండా స్నే హభావం, మానసి కోల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందడానికి దోహద పడతాయని మోత్కూర్, అడ్డగూడూర్, యాద గిరిగుట్ట ఎస్సైలు డి.నాగరాజు, కే.నాగరాజు, డి.ఉదయ్‌కుమార్ అన్నారు. మోత్కూర్ షటిల్‌క్లబ్, ఇండోర్‌షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన షటిల్ టోర్నమెంట్స్ విజేతలకు బుధవారం ఎస్సైలు షీల్డ్‌లను అందజేశారు. మోత్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం బహుమతుల పంపిణీ కార్యక్రమానికి పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడారు. క్రీడలు అన్ని వయస్సుల స్థాయి వారికి ఎంతో అవసరమని, ఉత్సాహానికి, ఆనందానికి దోహద పడుతాయని తెలిపారు. షటిల్ అవుట్డోర్ నిర్వహణలో ఏ విభాగంలో మద్ది సోమేశ్వరులు-అన్నపుయాకు ప్రథమ, బయ్యాని నరసింహ- సొల్లేటి సోమేశ్ ద్వితీయ. బి గ్రూప్ విభాగంలో కొత్తపెల్లి వెంకటేశ్వర్లు-ఘనగాని నరసింహ (ప్రథమ) గంధ మల్ల



సుమన్-మోత్కూర్ రమేష్ ద్వితీయ, అవుట్డోర్, ఇండోర్ సంయుక్త నిర్వహణలో ఏ విభాగంలో పురుగుల శ్రీను-చేతరాష్ వెంకన్న ప్రథమ,మొరిగాల శ్రీను-బీసు భాస్కర్ ద్వితీయ బి గ్రూప్ విభాగంలో బరిగల రామచంద్రు-పల్లపు సాయి ప్రథమ కూరెళ్ళ రవి-అన్నపు యాకు ద్వితీయ బహుమతులను గెలపొందారన్నారు.రిటైర్డ్ టీచర్ మర్రి రామస్వామి జ్ఞాపకార్థం వారి కుమారుడు మర్రి అనిల్‌కుమార్ షీల్డ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు వెలిమినేటి. జహంగీర్, మద్ది సోమేశ్వర్, మోత్కూరు రమేష్, బయ్యాని నరసింహ, లింగస్వామి, పోచం సోమయ్య, కాపర్తి సైమన్, జాషువా, ఆధిత్య, అశోక్, సభ్యులు పాల్గొన్నారు.

పెద్దయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన చిరుమర్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండలంలోని తొండ్లాయి గ్రామ మాజీ ఎంపీటీసీ చింత దేవమ్మ భర్త చింత పెద్దయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య బుధవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నీళ్లివ్వకపోతే రహదారుల దిగ్బంధం

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-మునగాల



శ్రీరాంసాగర్ కాల్వకు నీరివ్వక పోతే రైతులతో ఆందోళనలు నిర్వహిస్తామని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ హెచ్చరించారు. బుధవారం నేలమర్రి గ్రామంలో ఎండిపోయిన వరి పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. రేపటి నుంచి కాల్వకు నీరివ్వక పోతే అవసరమైతే రహ దారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. శ్రీరాంసాగర్ రెండవ దశ కింద పొలాలు మొత్తం ఎండిపోతుంటే ఉత్తమ్ కుమార్ రెడ్డి ఏమి చేస్తున్నట్లని ప్రశ్నించారు. ప్రజలే మా సంతానం, మేము దత్తత తీసుకున్నామని చెప్పుకునే ఉత్తమ్ కుమార్ రెడ్డిని నియోజకవర్గంలో అడుగు పెట్టనియ్యమన్నారు. కనీసం నాటు కూలీల మందమైనా పంటలు పండని పరిస్థితి దాపురించిందన్నారు. ఒక వైపు ఛీఫ్ సెక్రటరీ రిజర్వాయర్లలో నీరుందని ఇబ్బందిలేదని చెబుతుంటే ప్రభుత్వం అధికారులు ఆలోచించక పోవటం బాధకరమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అద్య క్ష కార్యదర్శులు తొగరు రమేష్, ఎలకా వెంకటరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కు మార్,మునగాల గ్రామశాఖ అద్యక్షులు వుడుం కృష్ణ, మునగాల ఆకుపాముల సింగిల్ విండో చైర్మన్లు కందిబండ సత్యనారాయణ, వల్ల పురెడ్డి రామిరెడ్డి, వివిధ గ్రామాల శాఖ అద్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



ఈ నెల 9న చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్న ఎస్ఎఫ్ఐ మండల స్థాయి టాలెంట్ టెస్టును జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి లావుడియ రాజు కోరారు. బుధవారం పట్టణకేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న టాలెంట్ టెస్ట్ కరపత్రాలను సంఘం నాయకులు, విద్యార్థులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడం, భయాన్ని పోగొట్టడం కోసం టాలెంట్ టెస్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. త్వరలో రాబోయే పదో తరగతి పరీక్షలకు మానసిక ఒత్తిడి లేకుండా ధైర్యంగా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. తల్లిదండ్రుల కళలను నిలబెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం మండలకార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, అధ్యక్షులు ప్రకాశ్, నాయకులు రవి, నందీశ్వర్, అజయ్, శ్రీవేద, మౌనిక, నందిని, శివ, రఘుపతి, నందు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

మండల కేంద్రంలో ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్ బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు అన్నపాక అనిల్ పాల్గొన్నారు.

ముమ్మారంగ కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు

నవతెలంగాణ-చిలుకూరు

ఉపాధి పనులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నామని పంచాయతీ కార్యదర్శి షరీపుద్దీన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉపాధి హామీ పనులను పరిశీలన చేసి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వెడల్పు కొలతలు పొడవు అన్ని ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా కొనసాగిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పుస్తకంలో ఉన్న పేర్లను కూలీ కొచ్చిన వ్యక్తి ఫోటో పేరును పరిశీలన చేసి నిర్వహిస్తున్నామన్నారు. కూలీలకు ఎండలు ముదురుతున్నందున ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు కొనసాగిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దొంతగాని నరసింహారావు, సిద్దెల రాజేష్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలి : ఆనంద్

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



ఉపాధి హామీ జాబ్ కార్డుతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ రూ.12 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలో ఉపాధి హామీ కూలీలు పని చేస్తున్న ప్రదేశంలో కలుసుకొని వారికి కల్పిస్తున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి రూ.12 వేల ఇస్తానని చెప్పి నేడు జాబు కార్డుకు, ఉపాధి హామీ పనిదినాలకు లింకు పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు కావలి కృష్ణయ్య, ఆర్ సత్యనారాయణ, కూలీలు అవలీల, హామీన, బి ధనలక్ష్మి, బి కొటేష్, రాంబాబు, బుచ్చయ్య పాల్గొన్నారు.

గ్రామీణ పోరుయాత్రను జయప్రదం చేయాలి

- సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు శ్రీనివాసచారి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చేపట్టిన గ్రామీణ పోరుయాత్రన జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి శ్రీనివాసచారి కోరారు. బుధవారం మండలంలోని గుజ్జ గ్రామంలో కొండవీటి మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామ శాఖ సమావేశంలో శ్రీనివాస చారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి మాట్లాడారు. ఈనెల 5నుండి30 వరకు గ్రామాల్లో సీపీఐ(ఎం) పోరుయాత్ర నిర్వహిస్తుందన్నారు. ప్రజా సమస్యలు, రోడ్లు, ఇండ్లు, ఇళ్ల స్థలాలు, రేషన్‌కార్డులు, పెన్షన్స్ భూసమస్యలపై సర్వే నిర్వహిస్తామన్నారు. మండలంలో ఎట్లాంటి సాగునీటి వనరులు లేకపోవడం వల్ల రైతులు పంటపొలాలు ఎండిపోతున్నాయన్నారు. సాగునీటి వసతిని కల్పించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా పెట్టుబ డుదారులకు అనుకూలమైన



పాలన కొనసాగిస్తు న్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇంటికో ఉద్యోగం ఇస్తానని చెప్పి నిరుద్యోగులను గాలికి వదిలేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముత్యాలు,జిల్లా నాయకులు గుజ్జశాఖ కార్యదర్శి చాడ నరసింహ,మండల కమిటీ సభ్యులు కుకుడాల మంగమ్మ, దాడి మైపాల్ రెడ్డి,దోడ సత్తిరెడ్డి, మాణిక్యాల ఎలమంద, మల్లె కృష్ణారెడ్డి,కొండ్రెడ్డి పాపిరెడ్డి, దోడ అనంతరెడ్డి, నరసింహ, పి.తెర్మాయ, గంగాదేవి ముత్యాలు, మంగ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులు జీవితంలో ఉన్నతంగా ఎదగాలి



- ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థినులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డిలు అన్నారు. బుధవారం స్థానిక ఎస్సి గురుకుల బాలికల హాస్టల్ ప్రహరి గోడ నిర్మాణ పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సూచన మేరకు సువెన్ ఫార్మా కంపెనీ వారు స్పందించి సిఎస్ ఆర్ నిధులతో నిర్మాణం చేపట్టడం హర్షణీయమని వారు పేర్కొన్నారు. విద్యార్థినులు తమ చదువులో రాణించాలని, బట్టీ పట్టి చదవడం కాకుండా సబ్జెక్టుపై పట్టు సాధించాలని, విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. తాను పదవ తరగతిలో గోల్డ్ మెడల్ సాదించానని, ఇంటర్ లో రాష్ట్ర స్థాయి ర్యాంకు, ఇంజనీరింగ్‌లో ఉస్మానియా విశ్వ విద్యాలయంలో టాపర్‌గా నిలిచానని సర్వోత్తమ రెడ్డి పేర్కొన్నారు. సూర్యాపేట నియోజకవర్గం ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఇక్కడకు రావడం జరిగిందని అన్నారు. సూర్యాపేట లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి ఎన్ ఆర్ ఐలను ఆహ్వానించి ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పన చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, మాజీ కౌన్సిలర్ లు బైరు శైలేందర్, పోలగాని బాలు, అనంతుల యాదగిరి, జహీర్, కుంభం రాజేందర్, వేములకొండ పద్మ, శబరినాథ్, నాయకులు అబ్దుల్ రహీం, నాగుల వాసు, ఆలెటి మాణిక్యం, పందిరి మల్లేష్, చెంచల నిఖిల్, కోల నాగరాజు, సువెన్ ఫార్మా కంపనీ అసోసియేట్ హెడ్ రమేష్ బాబు, సీనియర్ మేనేజర్ వెంకటరమణ, పిఆర్ వొ సైదులు, కృష్ణ, జీవన్ నాయక్, ఎస్ సి సంక్షేమ అధికారి లత, హాస్టల్ వార్డెన్ వాణి జ్యోత్స్న పాల్గొన్నారు.

ఉద్యోగుల బకాయిలపై చర్యలు తీసుకోవాలి

- బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు దశరథ్ నాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావల్సిన బకాయిలు, ఇవ్వాల్సిన పీఆర్సీ, డీఏలపై రేపటి కేబినెట్ మీటింగ్‌లో చర్చించి చర్యలు తీసుకోవాలని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్ కోరారు. బుధవారం మిర్యాలగూడలో జరిగిన సంఘం సమావేశంలో మాట్లాడుతూ గత రెండేండ్ల క్రితం ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావల్సిన బకాయిలు నేటికీ రాక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెండున్నర ఏండ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు డీఏలు ఇవ్వడం లేదని దాంతో 5డీఏలు బకాయి వున్నదని, మార్చిలో ఇస్తామన్న ఒక డీఏతో పాటు మిగిలిన డీఏల చెల్లింపులపైన చర్యలు తీసుకోవాలని కోరారు. అందరికీ అన్నీ చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగుల విషయంలో సానుకూలంగా స్పందించాలని కోరారు.సమావేశంలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు శ్రీను, రమేష్, లక్ష్మణ్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-కోదాడ టౌన్



కవలలు అసోసియేషన్ కోదాడ వారి సారథ్యంలో బుధవారం పీఎం శ్రీ బాయ్స్ హైస్కూల్ కోదాడలో విద్యార్థులకు పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. కోదాడ మండల విద్యాధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి సలీం షరీఫ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడినారు. కోదాడ కవలలు అసోసియేషన్ సమాజ హితంకోరి సేవలు చేయడం అభినందనీయమని తెలిపారు. కవలలు అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చలిగంటి రామారావు, నోముల శరత్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సమాజం కోరి ఎంతో కొంత సమాజానికి తిరిగి ఇచ్చేయాలన్నారు. కవలల అసోసియేషన్ కోశాధికారి కొల్లూరి శ్రీనివాస్ సభ్యులు చలిగంటి లక్ష్మణ్, ఎస్.కె అహ్మద్ అలీ కోళ్లూరు నాగేందర్ పాల్గొని మాట్లాడినారు. కోదాడ పట్టణంలో గత పది సంవత్సరాల నుండి కవలు అసోసియేషన్ విద్యాభివృద్ధికి, సమాజ హితం కోరి సేవలందిస్తున్నట్లు తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు బడుగుల సైదులు, వి.మీనాక్షి ఈ. శ్రీనివాసరెడ్డి, డి.లింగయ్య, కే. రామకృష్ణ, సీహెచ్.వేణు కుమార్ ఎస్కే కాజామియా పాల్గొన్నారు.

కెరీర్ గైడెన్స్ వర్క్‌బుక్‌లు అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉపయోగపడే కెరీర్ గైడెన్స్ వర్క్ బుక్కులు బుధవారం అందజేశారు. ప్రభుత్వం నుంచి జిల్లాలోని వివిధ పాఠశాలలకు అందజేసిన వర్క్ బుక్కులను ప్రధానోపాధ్యాయుడు కుంభం ప్రభాకర్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు అందజేసి వాటి ప్రాముఖ్యతను వివరించారు. 10వ తరగతి పూర్తయిన తర్వాత ఉన్నత విద్యను ఏ గ్రూపులలో అందజేస్తుందో వివరిస్తూ ఆ వర్క్ బుక్ లలో పొందుపరిచారన్నారు. పరీక్షల అనంతరం విద్యార్థులు వర్క్ బుక్ లోని సమాచారాన్ని అవగాహన చేసుకుని తమకు ఇష్టం ఉన్న కోర్సులలో చేరవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మౌనిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-పాలకీడు

మండల కేంద్రంలోని మౌనిక న్యూ మాంటిస్సోరి పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు పాటు ప్రధానోపాధ్యాయులుగా ప్రణయ్ తేజ్, ఎంఈఓగా శ్రీకాంత్, డీఈవోగా వర్షిని, కలెక్టర్ గా ఐశ్వర్య, జాయింట్ కలెక్టర్‌గా గౌతం, డిప్యూటీ డీఈవోగా స్రవంతి, ఎడ్యుకేషన్ మినిస్టర్‌గా చరణ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా పాత్ర నిర్వహించి విద్యార్థులు తన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆదిమల్ల గోపి, ఉపాధ్యాయులు శైలజ ప్రతాప్, నారాయణమ్మ, శ్రీలత, వనిత, శిరీష, సౌజన్య, మమత పాల్గొన్నారు.

బాలికలకు బెడ్ షీట్ల పంపిణీ

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా విద్యాలయంలో బుధవారం 200 మంది విద్యార్థినులకు ఎంఈఓ బాలునాయక్ చేతుల మీదుగా బెడ్ షీట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ నాగరాణి, సిఆర్‌టిలు విజయశ్రీ, స్వప్నమేరీ, రేణుక, భవాని, అరుణ, ఇందిరా జ్యోతి, స్వాతి, సునీత పాల్గొన్నారు.

రూ.550కే.. రూ.10లక్షల బీమా

నవతెలంగాణ-మద్దిరాల

రూ.550 లకే రూ.10 లక్షల ప్రమాద బీమా అందుబాటులో ఉన్నట్టు రెడ్డి గూడెం తపాలా శాఖ పోస్ట్మాస్టర్ పులి గౌతం పేర్కొన్నారు. బుధవారం రెడ్డిగూడెంలో పాలసీ భీమ శిబిరం ఏర్పాటు చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ తపాలా శాఖ రిలయన్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అందిస్తున్న సంవత్సరం బీమా పథకం పొందిన వారికి పది లక్షల ప్రమాద బీమా తో పాటు అనారోగ్యానికి గురైతే లక్ష రూపాయల వరకు నగదు రైత వైద్య సేవలు అందుకోవచ్చు అన్నారు. పాలసీదారుల సౌకర్యార్థం ఈ పథకం అన్నిపోస్ట్ ఆఫీసులలో ఈ పాలసీలు చేసుకోవచ్చని అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ గౌతం ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

నవతెలంగాణ-తిరుమలగిరి

యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత అన్నారు. తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామపంచాయతీలో మత్తు పదార్థాలపై కళాజాత ప్రదర్శన నిర్వహించారు. ఈ మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా టీం లీడర్ పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడారు. యువత గంజాయి డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలకు మత్తుకు బానిసలు కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు. ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్,పాక ఉపేందర్, మేడిపల్లి వేణు, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, నెమ్మాది స్రవంతి, పోతరాజు శిరీష, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సోమప్ప దేవాలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలం సోమారం గ్రామంలోని శ్రీ భృగు మాలిక సోమప్ప సోమేశ్వ దేవాలయ హుండీ ఆదాయాన్ని బుధవారం నాడు లెక్కించారు. సంవత్సరం ఆదాయం లక్ష 10876,టికెట్ల ద్వారా 63,900, కొబ్బరికాయల ద్వారా లక్ష 5000, లడ్డు పులిహోర ద్వారా 85 వేలు మొత్తం మూడు లక్షల 64 వేల 776 రూపాయలు వచ్చినట్లు మిర్యాలగూడ డివిజన్ ఇన్స్పెక్టర్ (పర్యవేక్షణ అధికారి)ఏడుకొండలు తెలిపారు. లెక్కింపు కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చిత్తనూరి సత్యనారాయణ,ధర్మకర్తలు లక్ష్మయ్య,సైదులు,సోమయ్య, బాలమణి, ఆలయ పూజారి ఇరువంటి. శ్రీనివాస్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల భూమిని పట్టాలున్న లబ్దిదారులకు అప్పగించాలి

నవతెలంగాణ-నాంపల్లి

ప్రభుత్వం ఇండ్ల స్థలాలకు ఇచ్చిన భూమిని పట్టాలున్న లబ్దిదారులకు అప్పగించాలని సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామంలో సర్వే నెంబర్ 6,7లో 1999 సంవత్సరంలో పేదల ఇంటి స్థలాల కోసం కొనుగోలు చేసిన ఇండ్ల స్థలాల భూమిని బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ గతంలో 82 మంది పేదలకు పంపిణీ చేసిన ఇండ్ల స్థలము భూమిని వారికే అప్పగించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అట్టి భూమిలో గుడిసెలు వేయించి పేదలతో నివాసముండే విధంగా పోరాడుతామని పిలుపునిచ్చారు. పేదలు ఇండ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని పార్టీలు ఎన్నికల్లో వాగ్దానం చేయడం తప్ప అమలుకు నోచుకోవడం లేదని అన్నారు. గతంలో ఈ 6,7, సర్వే నెంబర్లు ఉన్న నాలుగు ఎకరాల ఇంటి స్థలాల భూమిని కొంతమంది భూస్వాములు ఆక్రమించాలని చూసినప్పుడు సీపీఐ(ఎం) ముందుండి పోరాడిందన్నారు. ఇది అర్హులైన నిరుపేదలకు కేటాయించి ఇంటి స్థలాలు ఇవ్వాలని గతంలో నాంపల్లి తాహసీల్దార్ కార్యాలయం వరకు సీపీఐ(ఎం) పాదయాత్ర నిర్వహించిందని గుర్తు చేశారు. పలుమార్లు ఎమ్మార్వో, దేవరకొండ ఆర్డీఓ, కలెక్టర్‌కి పలుమార్లు వినతి పత్రాలు ఇచ్చినా ధర్నాలు చేసిన ఫలితం లేకుండా పోయిందని అన్నారు. ఇప్పటికైనా జిల్లాలో అనేక గ్రామాలలో ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసిందని, కొంత ప్రభుత్వ భూమిని సేకరించి పేదలకు పంపిణీ చేసినప్పటికి నేటికీ పేదలకు అప్పగించక పోవడం అన్యాయం అన్నారు. ఈ నెల అంతా ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి మండల కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేయనున్నట్లు అయిన తెలిపారు. ఈనెల 28వ తేదీన కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించనున్నట్లు అధిక సంఖ్యలో పేదలు పాల్గొని తమ డిమాండ్ నెరవేర్చవరకు పోరాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు కొమ్ము లక్ష్మయ్య, గడ్డం గురుమూర్తి, జడ వెంకటయ్య, ఇరిగి శీను, కురుపాటి నిరంజన్, జడ లింగయ్య, గడ్డం ఎల్లయ్య తుర్పాటి సైదులు, కోటేష్, శంకర్, పర్వతాలు, ధనమ్మ, శ్రీశైలం, యాదయ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

'సామాజిక సేవా రంగంలో ప్రభాకర్ కృషి ఎనలేనిది'

నవతెలంగాణ-సూర్యాపేట

సామాజిక సేవా రంగంలో దుర్గం ప్రభాకర్ కృషి ఎనలేనిదని చారిటీ హోం ఆనాథాశ్రమం ఫౌండర్ బ్రదర్ జాటోత్ డేవిడ్ నాయక్, నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా జలగం జేమ్సు అన్నారు. బేతెస్థ మినిస్ట్రీస్ ఫౌండర్, తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు, జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా బుధవారం స్థానిక తన నివాసంలో ఆయనకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం వారు మాట్లాడారు. నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు పలువురు పాస్టర్స్ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువా, పూల బొకే తో ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేతెస్థ మినిస్ట్రీస్ డైరెక్టర్ దుర్గం హెప్సిబా, చివ్వేంల మండల పాస్టర్స్ అధ్యక్షులు రెవ గుగులోతు బాలాజీ నాయక్, రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిస్టోఫర్, పాస్టర్ ధరవత్ శాంసంగ్ నాయక్, మామిడి క్రిస్టోఫర్, బానోత్ సుధాకర్,పాస్టర్ ధరవత్ సాల్మాన్ లింగ నాయక్,రెడ్డి పల్లి ప్రేమ్ సాగర్,పాల్వాయి అజయ్, తుంగతుర్తి ప్రధాన కార్యదర్శి పాస్టర్ బాకి సుదీర్, చింతలపాటి సుదర్శన్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండల కేంద్రంలో తెలంగాణ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళా సమాఖ్య సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్ష్మీ మాట్లాడుతూ మన దేశంలో ఒక మహిళ భారత ప్రధానిగా పనిచేసిన ఘన చరిత్ర అని గ్రామపంచాయతీ వార్డు మెంబర్ మొదలుకొని ప్రధానమంత్రి వరకు అనేకమంది మహిళలు ఈ దేశంలో రాజ్యాధికారంలో పాలనలో భాగం పంచుకున్నారని, కింది స్థాయి ఉద్యోగిగారించి ఐఏఎస్, ఐపీఎస్ అధికార స్థాయి వరకు అనేక మంది మహిళలు పని చేశారని, కానీ దేశంలో మహిళలపై దౌర్జన్యాలు ఆగడం లేదని ఒంటరి మహిళలపై హత్యాచారాలు కామాంధులు ఆగడాలు, అకృత్యాలు గ్యాంగ్ రేప్ లు నిత్య కృత్యమయ్యాయని ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా మహిళలకు రక్షణ కరువైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అత్యాచారాలు లేని ఒక మహోన్నత భారతాన్ని నిర్మించుకునేందుకు ప్రజలు పాలకులు, మహిళా సంఘాలు ఐక్యంగా కృషి చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఉడతల సత్యవతి, పఠాన్ ఆశ, చిలుకూరి పద్మ, లక్ష్మమ్మ సరిత, పద్మ పాల్గొన్నారు.

రైతు భరోసా అందించడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

రాష్ట్రంలో రైతులకు రైతు భరోసా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. బుధవారం పట్టణంలోని బీసీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు పథకాన్ని అమలు చేసి ఎకరాకు రూ.5వేల చొప్పున ప్రతి రైతుకు అందించిందని కాని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో ఎకరాకు రూ.7500 అందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను చిన్నచూపు చూస్తుందని, రైతులను ఆదుకోకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. రైతును రాజుగా చేస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వం చిత్రహింసలకు గురి చేస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరికి సకాలంలో పూర్తిస్థాయిలో రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దాసరాజు జయరాజు, సిద్దం రాజు, నాయిని భాస్కర్, ఆంజిగౌడ్, గంగాధర్, ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకట్రామయ్య చెరువుకు సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-రామన్నపేట

మండలకేంద్రంలోని వెంకటరామయ్య చిన్నచెరువుకు సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేసి, కంచెను ఏర్పాటు చేయాలని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కందుల హనుమంతు డిమాండ్ చేశారు. బుధవారం రామన్నపేట మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు అనంతరం తహసీల్దార్ లాల్‌బహదూర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పరిధిలో ఉన్న వెంకట్రామయ్య చెరువు, లోతుకుంట, తంబాలకుంటలలో సర్వే నిర్వహించి హద్దురాళ్లను ఏర్పాటుచేసి పరిరక్షించాలని కోరారు. మత్స్యకారులకు, రైతులకు, పట్టణ ప్రజలకు జీవనాధారమైన చెరువులు, కుంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి పిట్టలమత్స్యగిరి, డైరెక్టర్ రేపాకరాజు, మాజీ డైరెక్టర్ బచ్చురాములు, సాధుల యాదగిరి, మత్స్య మహిళ సొసైటీ ఉపాధ్యక్షులు రేపాక పోచమ్మ, డైరెక్టర్ కందుల లలిత, రాములమ్మ లక్ష్మమ్మ, భాగ్యమ్మ ఇందిరమ్మ, పద్మ, నర్సమ్మ యాట గణేష్, బోళ్ల ఎంకన్న, పట్ల శ్రీశైలం, శంకరయ్య పాల్గొన్నారు.

ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో మొత్తం 350 మంది విద్యార్థులు గాను 340 మంది విద్యార్థులు హాజరయ్యారని,. మిగతా 13 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్, చీఫ్ సూపరింటెంట్ వెంకట రమణ తెలిపారు.పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని,పరీక్ష రాసే విద్యార్థులు,ఉదయం 8.30 గంటలకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 వరకు జరుగుతాయని, నేరేడుచర్ల స్పందన జూనియర్ కళాశాల, గరిడేపల్లి మండలంలో గడ్డిపల్లి మోడల్ స్కూల్,గరిడేపల్లి కస్తూరిబా పాఠశాల,విద్యార్థులు,మండలంలోని చిల్లేపల్లి ఉన్న(గుడుగుంట్లపాలెం)జ్యోతి రావు పులే గురుకుల బాలికల విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రంలో తహసీల్దార్ సురగి సైదులు పరిశీలించారు.విద్యార్థులకి త్రాగునీరు, టాయిలెట్స్, బెంచిల్ గురించి ప్రిన్సిపాల్ అడిగి వివరాలు తెలుసుకున్నారు.

కోదాడటౌన్:

కోదాడలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటల వరకు పరీక్ష జరుగగా.. విద్యార్థులను గంట ముందు నుంచే అంటే ఉదయం 8 గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఇక పరీక్ష మొదలయ్యాక 9.05 నిమిషాలకు వచ్చిన విద్యార్థులను కూడా పరీక్షకు అనుమతించారు. తొలిరోజు పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులకు వాచ్‌లు, సెల్‌ఫోన్లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను లోనికి అనుమతించలేదు.

ఉద్దీపన పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన

నవతెలంగాణ-నకిరేకల్

ఉద్దీపన వివిఎం ఎయిడెడ్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పాత్రలను పోషించారు. ముగింపు సమావేశంలో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కే ఎన్ ఆనందన్ మాట్లాడుతూ స్వపరిపాలన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా తయారయ్యేందుకు ఇదొక వేదిక అవుతుందని పేర్కొన్నారు. అనంతరం వివిధ పాత్రలను పోషించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర భద్రయ్య, ఉద్దీపన అకాడమిక్ కోఆర్డినేటర్ కె. రామకృష్ణ, ఉపాధ్యాయులు రామయ్య, జీవన్, సోనీ, హారతి, నాగజ్యోతి, నందన పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

నవతెలంగాణ- చిట్యాల

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి నరసింహ గౌడ్ సతీమణి అంతటి పారిజాత గౌడ్ జన్మదిన0 సందర్భంగా బుధవారం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అంశాల శ్రవణ్ గోలి నరేష్ గారి ఆధ్వర్యంలో వెలిమినేడు జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్ను లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, శంభు లింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఆరూరి నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కాటం సత్తయ్య దేశబోయిన మల్లేష్ ,గోలి మహేష్ , చింతకింది వెంకటేష్ ,వడ్డేపల్లి శివప్రసాద్, ఎండి అమీర్, ఉమ్మెత్తల శివ ,ఆరూరి శివకుమార్ ,గుండ్లపెల్లి సైదులు, బైకానీ స్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, బాలిక సాధికారత పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-డిండి



సైబర్ నేరాలు, బాలిక సాధికారత పై విద్యార్థులకు ఎస్సై రాజు బుధవారం అవగాహన కల్పించారు. డిండి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాల లో బుధవారం పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా ఎస్సై రాజు హాజరై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతా నుండి నగదు ఖాళీ చేయడం, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ ఖాతా దుర్వినియోగం, న్యూడ్ కాల్స్ పట్ల అవగాహన కల్పించారు. ఎవరైనా మోసానికి గురైనట్లైతే ధైర్యంగా 1930 నెంబర్ కి ఫోన్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, శ్రీలత, బిచ్చయ్య, రమ, సుశీల, రామారావు, విజయ్, వెంకటేష్, చెన్నయ్య, సోమయ్య, రవి, కృష్ణ, జ్యోతి, రుంషా, సందీప్, రమేష్, ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ వెంకటేష్, వీరాస్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

నార్కట్‌పల్లి పట్టణ కేంద్రానికి చెందిన కంబాలపల్లి రాంబాబు కుమార్తె జన్మదిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించాలి

నవ తెలంగాణ -కొండమల్లేపల్లి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించాలని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ, జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగలు అన్నారు. బుధవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల డప్పుల ప్రదర్శన చేస్తూ రహదారిపై డప్పుల ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగ ఉపకులాల వాటా 11% ఇవ్వాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత శ్రీ మందకృష్ణ నాయకత్వంలో 30 ఏండ్లుగా అడ్డుపెరగని పోరాటం చేస్తూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచారన్నారు. రాష్ట్రంలో మాదిగ ఎమ్మెల్యేలకు రెండు మంత్రి పదవులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి మారుపాక గోపాల్ , కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు ఏదుల ఎల్లయ్య మాదిగ, మాజీ సర్పంచులు గడ్డం శ్రీరాములు, పంది రుద్రమ్మ శ్రీను, మాజీ ఎంపీటీసీ వి. మహేష్ ,ఆదిరాల రమేష్ మాదిగ, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు వి. కృష్ణయ్య, వీ. యాదయ్య, పి. సాయిలు, పి. అంజయ్య పాల్గొన్నారు.

పింగిలి శ్రీపాల్ రెడ్డి గెలుపుపై పీఆర్‌టీయూ సంబురాలు

నవతెలంగాణ-నాంపల్లి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పింగిలి శ్రీపాల్ రెడ్డి అఖండ మెజారిటీతో గెలిచినందున బుధవారం టీఎస్‌పీఆర్‌టీయూ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. శ్రీపాల్‌రెడ్డిని గెలిపించిన ఉపాధ్యాయ, అధ్యాపక మిత్రులకు కృతజ్ఞతలు తెలియజేసి, మిఠాయిలు పంపిణి చేశారు. రాబోయే రోజుల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ, అధ్యాపకుల సమస్యలు అన్ని శ్రీపాల్ రెడ్డి పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు రఘువర్ధన్ రావు, బాలాజి, యుగేందర్, అరుణ్‌కుమార్, కిరణ్‌కుమార్, వెంకటయ్య, శ్రీధర్ రెడ్డి, ఇనాశమ్మ, సైదులు, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారికి అండగా కాకతీయ సేవా సమితి

నవతెలంగాణ-కోదాడటౌన్

ఆపదలో ఉన్న నిరుపేదలను ఆదు కునేందుకు కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో సహకారం అందించి అండగా ఉంటున్నామని సేవా సమితి సభ్యులు తెలిపారు. బుధవారం బైపాస్ రోడ్ లో నూతనంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపం వద్ద నిరుపేద కుటుంబాలకు, సమాజంలో వెను కబడిన వర్గాలకు, ప్రతిభ కలిగి చదువు దూరమైన విద్యార్థులకు రూ.1,10,000 ఆర్థిక సహాయాన్ని బాధి తులకు అందజేసి మాట్లాడారు. కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కులాలకు,మతాలకు అతీతంగా సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలను ఆదు కునేందుకు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని తెలిపారు. గతంలో కూడా ఎంతోమందికి తమ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్థికంగా సహకారం అందించామనిగుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పెదనాటి వెంక టేశ్వరరావు, సురేష్, డాక్టర్ జాస్తి సుబ్బారావు, ముత్తవరపు పాండు రంగారావు, రావెళ్ల సీతారామయ్య, ఫార మౌంటు అధినేత వెనిగళ్ళ సురేష్, గంట సత్య నారాయణ కాకర్ల వెంకటేశ్వరరావు, బొల్లు రాంబాబు, భ్రమరాంబ,అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా సామగ్రి పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బంగారు గడ్డలో జనయేత్రి ఫౌండేషన్ సౌజన్యంతో ఫౌండేషన్ సభ్యురాలు ఫేరోజా పుట్టినరోజు పురస్కరించుకొని మార్చి 21వ తేదీనుండి జరగనున్న పదవతరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బాలు నాయక్ మాట్లాడుతూ విద్య ఈ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన సాధనం అని...విద్య ద్వారా మాత్రమే అన్ని రకాల కలలను సాకారం చేసుకోవచ్చుఅని ప్రతివిద్యార్థి కష్టపడిచదవడం అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వీరనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు మంచి శిక్షణపూర్తిచేసిన ఉపాధ్యాయ బృందం అందుబాటులో ఉంటుందని వారి సలహాలు సూచనలతో పరీక్షలను విజయవంతంగా రాసి మంచి గ్రేడు సంపాదించి జీవితంలో ఉన్నతశిఖరాల వైపు పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మునీర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయపడడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జనయేత్రీ ఫౌండేషన్ గౌరవాధ్యక్షులు మిర్యాలగూడలోని అనుమల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ బాలాజీ నాయక్ ,కైరళీ కాన్సెప్ట్ స్కూల్ కరస్పాండెంట్ షేక్ అహ్మద్ ,జనయేత్రీ ఫౌండేషన్ సేవలను కొనియాడారు వారు పదవతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు అహ్మద్ మాట్లాడుతూ ప్రథమ, ద్వితీయ ,తృతీయ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు 5000 నగదు ప్రోత్సాహక బహుమతి అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రాంసింగ్ ,ఎల్లమ్మ, రజని, లక్ష్మి శ్రీనివాసు సైదిరెడ్డి వెంకటయ్య గారు మరియు విద్యార్థులు జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు యాదగిరి అమీర్ అలీ షాహిర్ రఫీ సీతారాం హనుమంతు రాజు తదితరులు పాల్గొన్నారు

ప్రధానోపాధ్యాయురాలిని సస్పెండ్ చేయాలని కలెక్టర్‌కు ఎస్ఎఫ్ఐ లేఖ

నవతెలంగాణ-క్లాక్‌టవర్

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు గత జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉచిత వస్తువులకు కూడా విద్యార్థుల దగ్గర డబ్బు లు వసూలు చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలును తక్షణమే.సస్పెండ్ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేశ్, ఖమ్మంపాటి శంకర్ బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి లేఖ రాశారు. మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల ను గతంలో ఉన్న నల్లగొండ జిల్లా కలెక్టర్ నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం కోసం జిల్లా లో కోన్ని ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేశారని తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పేద మధ్యతరగతి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల దగ్గర విద్యార్థుల కు ఇచ్చిన షూ ట్రాన్స్ పోర్ట్ చార్జీలు ఇవ్వాలని హుకుం జారీ చేసి ఆయా తరగతి క్లాస్ టీచర్లను ఇబ్బంది పెట్టి మరి విద్యార్థుల దగ్గర ఒక్కోక్కరి దగ్గర రూ.20నుంచి 50 వరకు సుమారు 50000 వేల రూపాయలు వసూలు చేశారని తెలిపారు.ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరారు.



జెడ్పీహెచ్ఎస్ లో ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

పట్టణ కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలోబుధవారం ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం జరుపుకున్నట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా , రాజకీయ నాయకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



వాత్సల్యలో ఇంజనీరింగ్ ఫ్రెషర్స్ డే సంబురాలు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

మండలంలోని అనంతారం గ్రామ పరిధిలో గల వాత్సల్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగం లో ఫ్రెషర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాత్సల్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ చైర్మెన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఫౌండర్ దరిపల్లి అనంతరాములు చిత్ర పటానికి పూలమాలలేసి ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థి దశ చాలా కీలకమైందని, ఈ దశలోనే విద్యార్థులు ఉన్నత పౌరులుగా ఎదగాలన్నారు. విద్యార్థులలో దాగున్న నైపుణ్యాలను ఎప్పటికప్పుడు వారిలో దాగి ఉన్న ఇన్నోవేషన్లను విజయవంతం చేసే దిశగా ఉంటామని తెలిపారు. వాత్సల్య కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మీ లక్ష్యాలను సాధించినప్పుడే జీవితం సార్థకమవుతుందన్నారు.ప్రతి విద్యార్థి వారి లక్ష్యాలను ఎంచుకొని దానిని నెరవేర్చుకోవాలని, తద్వారా ఉన్నతస్థాయికి ఎదుగుతారని తెలిపారు. క్యాంపస్ ప్లేస్మెంట్లలో విద్యార్థులందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా మాపై బాధ్యత ఉందని, దాన్ని కచ్చితంగా నెరవేరుస్తామని తెలిపారు.ప్రతిఏడాది జాబ్ మేళాలు నిర్వహించి విద్యార్థులకు 100 శాతం ఉద్యోగాలు కల్పిస్తామని తెలిపారు.ప్రిన్సిపాల్ బీవీ.రెడ్డి మాట్లాడుతూ 100 శాతం మార్కులు సాధించే దిశగా విద్యార్థులను నైపుణ్యవంతులుగా తీర్చిదిద్దరమే తమ లక్ష్యమన్నారు. తదనంతరం విద్యార్థులు ట్రెడిషనల్ దుస్తులతో ర్యాంప్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బీవీ.రెడ్డి, అకాడమిక్ ఇన్‌చార్జి గొల్లపల్లి సురేష్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు నరేందర్‌రెడ్డి, వెంకటేష్, రామాం జనేయులు, శృతి, నర్మద, కరుణాకర్, ప్రగతి, రేఖ, పరమేశ్వరి, శ్రీధర్ బాబు, సునీల్, భవాని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ గోపాలకృష్ణ, చంద్రశేఖర్, కావ్య, శంకర్, కల్పన, స్నాపిక, విద్యార్థులు పాల్గొన్నారు.

జెడ్పీహెచ్‌లో స్వపరిపాలనా దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఒక్కరోజు రాష్ట్ర ప్రజాప్రతినిధులుగా, అధికారులుగా, ఉపాధ్యా యులుగా పాత్రలు పోషించి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలోని తరగతి గదిలోకి వెళ్లి తోటి విద్యార్థులకు రాష్ట్ర ప్రజా ప్రతినిధులుగా, జిల్లా అధికారులుగా, ప్రధానోపాధ్యాయులుగా, ఉపాధ్యాయులుగా పాత్రలు పోషించి విద్యార్థుల చదువు గురించి పాఠశాల మౌలిక సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ పాత్రలు పోషించి ప్రతిభ కనబరిచిన టువంటి విద్యార్థులకు జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలు, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు సెలబ్రేషన్ షీల్డ్, బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.